ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమ వారం, ఆగస్ట్ 18, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము – I, నంబరు – 1,

జయనామ సంవత్సరం, శ్రావణం 27.

**MONDAY, THE 18th DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - I, NO.1,**

**27TH SRAVAN, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**సోమవారం, ఆగస్ట్ 18, 2014.**

## అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(2) సభా సమక్షంలో ఉంచే పత్రాలు.

*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## సోమ వారం,18వ తేది, అగస్టు, 2014

* * *

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**( మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

* * *

**జాతీయగీతాలాపనతో సభ ప్రారంభమయింది.**

* * *

**నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు, వాగ్రూప సమాధానాలు**

MR. CHAIRMAN : Now, I will take up Question Hour.

**వినియోగదారుల ఫోరములు**

ప్రశ్న నెం. 7457 (1)
శ్రీ అంగర రామ మోహన్, ఎం.ఎల్.సి., (స్దానికసంస్థలు, పశ్చిమగోదావరి):

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖా మంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల ఫోరంల సంఖ్య ఎన్ని?;

ఆ) గత 5 సంవత్సరాల నుండి ఈ రాష్ట్ర వినియోగదారు ఫోరంలలో రిజిష్టరైన, పరిష్కరించిన కేసుల వివరాలు తెలపండి;

ఇ) కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖా మంత్రి (శ్రీమతి పరిటాల సునీత) :

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో మొదట 23 జిల్లా ఫోరంలు ఏర్పాటయ్యాయి. అవి పూర్తికాలిక ప్రాతిపదికపై పనిచేస్తున్నాయి. ఆ తరువాత 1999లో హైదరాబాదు-IIలో ఒకటి, మరియు కృష్ణాజిల్లా విజయవాడలో మరొకటి మొత్తం (2) అదనపు జిల్లా ఫోరంలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంకనూ 2005 సంవత్సరంలో హైదరాబాదు-III, చిత్తూరు జిల్లాలోని తిరుపతి, విశాఖపట్నం-II, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం (4) అదనపు జిల్లా ఫోరంలను ఏర్పాటు చేయడమయింది.

ఆ) పట్టికను జతపరచడమయింది.

ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేస్తున్నాయి. కేసుల సత్వర పరిష్కారం కోసం, వినియోగదారు ఫోరం అధ్యక్షులకు, సభ్యులకు, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. వినియోగదారు ఫోరంలో దాఖలైన కేసుల సత్వర పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేస్తున్నాయి.

**2009 నుండి 30-06-2014 కాలానికి దాఖలైన, పరిష్కరించిన పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను చూపే పట్టిక**

| క్రమ సంఖ్య | జిల్లా ఫోరం పేరు | దాఖలైనవి | పరిష్కరించినవి | పెండింగులో ఉన్నవి |
|---|---|---|---|---|
| 1 | అనంతపూర్ | 668 | 504 | 164 |
| 2 | చిత్తూరు-1 | 385 | 330 | 55 |
| 3 | చిత్తూరు-IIలో ఉన్న తిరుపతి | 494 | 342 | 62 |
| 4 | తూర్పుగోదావరి-1లో ఉన్న కాకినాడ | 344 | 233 | 111 |
| 5 | తూర్పు గోదావరి-IIలో ఉన్న రాజమండ్రి | 467 | 387 | 80 |
| 6 | గుంటూరు | 1217 | 1107 | 110 |
| 7 | వైయస్ఆర్ కడప | 664 | 580 | 84 |
| 8 | కృష్ణలో ఉన్న మచిలీపట్నం | 275 | 211 | 64 |
| 9 | కృష్ణ-IIలో ఉన్న విజయవాడ | 1447 | 1242 | 205 |
| 10 | కర్నూలు | 801 | 564 | 237 |
| 11 | నెల్లూరు | 611 | 404 | 207 |
| 12 | ప్రకాశంలో ఉన్న ఒంగోలు | 739 | 454 | 285 |
| 13 | శ్రీకాకుళం | 800 | 696 | 104 |
| 14 | విశాఖపట్నం-1 | 1197 | 868 | 329 |
| 15 | విశాఖపట్నం-II | 1214 | 725 | 489 |
| 16 | విజయనగరం | 712 | 629 | 83 |
| 17 | పశ్చిమగోదావరిలో ఉన్న ఏలూరు | 1570 | 1207 | 363 |
| | **మొత్తం** | **13605** | **10573** | **3032** |

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ సమక్షంలో 30.06.2014 తేదీ నాటికి దాఖలైన, పరిష్కరించిన, పెండింగులో ఉన్న కేసుల సంఖ్యను చూపే పట్టిక.**

వినియోగదారుల వివాదాలు

| సంవత్సరం | దాఖలైనవి | పరిష్కరించినవి | పెండింగులో ఉన్నవి |
|---|---|---|---|
| 2009 నుండి 30/06/2014 | **880** | **457** | **423** |

మొదటి అప్పీళ్ళు

| సంవత్సరం | దాఖలైనవి | పరిష్కరించినవి | పెండింగులో ఉన్నవి |
|---|---|---|---|
| 2009 నుండి 30/06/2014 | **6439** | **5649** | **790** |

## రివిజన్ పిటీషన్లు

| సంవత్సరం | దాఖలైనవి | పరిష్కరించినవి | పెండింగులో ఉన్నవి |
|---|---|---|---|
| 2009 నుండి 30/06/2014 | **442** | **409** | **33** |

శ్రీ అంగర రామ మోహన్ ః అధ్యక్షా, చాలామంది వినియోగదారుల ఫోరం వరకు వెళ్లలేకపోతున్నారు. వెళ్లినా చాలా కేసులు పరిష్కారమవడం లేదు. అడుగడుగునా వినియోగదారులు మోసపోతున్నారు. ఆయా కేసులను సత్వరం పరిష్కరించాలని నేను మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా రైతులు మోటార్లు కొన్న తరువాత వాటికి గ్యారంటీ కార్డు ఇవ్వడం, అవి పనిచేయకపోతే వాటిని రిపేర్లు చేయడం వంటి విషయాలలో మోసపోతున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలని, వినియోగదారులకు నమ్మకం కలిగే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు జిల్లాలలో వచ్చిన కేసులన్నింటినీ ఫైల్ చేసుకుంటాము.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు)ః అధ్యక్షా, వినియోగదారుల ఫోరంలో ముఖ్యంగా అధ్యక్షులు, సభ్యులు ఉంటారు. అయితే, ఆ పోస్టులన్నీ ఖాళీగానే ఉంటున్నాయి. గౌరవ మంత్రిగారు సమాధానంలో ఆయా పోస్టులన్నీ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేస్తామని అన్నారు గానీ గత పది సంవత్సరాలలో ఎన్నడూ ఆ పోస్టుల భర్తీ జరగలేదు. వినియోగదారుల ఫోరం యొక్క అధ్యక్షులు మరియు సభ్యుల పోస్టుల్లో ఖాళీలు రాగానే వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకుని తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

10.10 AM

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల

ప్రశ్న నెం.7320 (2)

శ్రీమతి టి. రత్నాబాయి, శ్రీ ఆదిరెడ్డి అప్పారావు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత రెండు నెలల కాలంలో నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు కారణాలు ఏమిటి?

ఆ) ఈ విషయంలో తీసుకున్న చర్యల వివరాలు తెలపండి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖా మంత్రి (శ్రీమతి పరిటాల సునీత) ః

అ) నిత్యావసర సరుకుల ధరల స్థితి అనేది సమగ్ర జాతీయ గిరాకీ, సరఫరా స్థితిపై ఆధారపడి ఉంటుంది. ధరల ధోరణిని నిర్ణయించడంలో వాతావరణ పరిస్థితులు కూడా క్లిష్టమైన పాత్రను పోషిస్తాయి. గత రెండు నెలల కాలంలో సాధారణ ఆహార వస్తువుల ధరలు నిలకడగా ఉండగా, ఉల్లిపాయలు, టమాటా వంటి కూరగాయల ధరలలో పెరుగుదల ఉన్నది.

ఆ) ఒక రాష్ట్ర స్థాయి ధరల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడమయింది. సరుకుల ధరల స్థితిపై అది క్రమం తప్పకుండా సమావేశమవుతున్నది. ఉల్లిపాయలు, టమాటా కోసం రైతుబజారుల ద్వారా మార్కెట్ జోక్యాన్ని చేసుకోవడమయింది. ఉల్లిపాయలు, టమాటా ధరలు తగ్గుతున్న ధోరణులు కనిపించడం ప్రారంభమయింది. ముఖ్యమైన ఆహార సరుకులపై నిరంతర నిఘా చర్యలు, నిల్వ నియంత్రణ పరిమితులపై దృష్టి సారించడమయింది.

శ్రీమతి టి. రత్నాబాయి (నామినేటెడ్): అధ్యక్షా,1955, ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ ప్రకారం నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెట్‌ను కంట్రోల్ చేయడానికి 1980వ సంవత్సరంలో రూపొందించిన చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాల మంత్రులు, కార్యదర్శులతో 04.07.2014వ తేదీన జరిపిన సమావేశంలో ఇచ్చిన సలహాలపై ఈ ప్రభుత్వం యొక్క స్పందనను తెలియజేయవలసిందిగా తమరిద్వారా నేను గౌరవ మంత్రిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నేడు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిపోతున్నాయి. ఈ రేట్లను కంట్రోల్ చేయడానికి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో అనేకసార్లు చెప్పడం జరిగింది. ఈ ఏభై రోజులలో సుమారు ఏభై శాతం వరకూ అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడం జరిగింది. ఉదాహరణకు, మదనపల్లిలో రూ. 5 లు అమ్ముతున్న టమాటా, హైదరాబాదులో రూ. 80 లు అమ్మడం జరుగుతోంది. పంటలు పండించే రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఏదైనా నిధులను తీసుకువచ్చి ఈ రేట్లను కంట్రోల్ చేయడానికి ఏమైనా చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నదా? దీనిపై మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ ఆర్.పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న పరిస్థితిని మనం చూడడం జరిగింది. ముఖ్యంగా ఉల్లిపాయల ధరలను పరిశీలిస్తే కంటతడి పెట్టే పరిస్థితి ఉంది. రూ. 5 లు నుంచి రూ. 10 లు ఉండే ఉల్లిపాయలు రూ. 50 ల వరకూ పెరగడాన్ని మనం చూడడం జరిగింది. అదే విధంగా, తీయగా ఉండవలసిన చక్కెర, దాని రేటు పెరగడం వల్ల అది చేదుగా మారడం కూడా మనం చూశాము. టమాటా ధరలు కూడా మదనపల్లిలో రూ. 5 లు ఉంటే, హైదరాబాదులో రూ. 80 లకు పెరగడం కూడా చూడడం జరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న పరిస్థితుల్లో సామాన్యుడి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వారు రెండు పూటలా అన్నం తినలేని

దయనీయమైన పరిస్థితి కూడా నేడుంది. ఇటువంటి పరిస్థితుల్లో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం రాష్ట్రప్రభుత్వం గతంలో కూడా చెప్పడం జరిగింది. నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేయడం కోసం రాష్ట్రప్రభుత్వం తన బడ్జెట్‌లో ప్రత్యేక నిధిని కేటాయించి ఎప్పుడైనా ఈ విధమైన పరిస్థితులు ఎదురైనప్పుడు స్టోర్ చేసుకున్న నిత్యావసర వస్తువులను రిలీజ్ చేయడం లేదా ఆ ప్రత్యేక నిధి ద్వారా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడం జరుగుతుందని గతంలో కూడా రాష్ట్రప్రభుత్వం చెప్పడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపడుతున్నదో చెప్పవలసిందిగా తమరిద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ధరల స్థిరీకరణకు సంబంధించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కొరకు కొంత మొత్తాన్ని కేటాయించి ధరల పెరుగుదలను నియంత్రిస్తామనే వాగ్దానాన్ని గత ప్రభుత్వాలు చేయడం జరిగింది. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం నుంచి పెరిగిన ధరలు ఈ రెండు నెలల్లోనే పెరగడం జరిగింది. కూరగాయలు, నిత్యావసర వస్తువులు మరియు సాధారణ ప్రజలు వాడే వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల సామాన్య ప్రజలు అల్లాడిపోతున్న పరిస్థితి ఉంది. ఈ ధరలను నియంత్రించడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న క్రియాశీలకమైన చర్యలు ఏమిటి? గౌరవ ఆర్థిక మంత్రిగారు కూడా ప్రస్తుతం సభలో ఉన్నారు. ధరల స్థిరీకరణకు సంబంధించి రాబోయే బడ్జెట్‌లో ఏదైనా ప్రత్యేక కేటాయింపులు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదా అనే విషయం గురించి చెప్పవలసిందిగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, గత నెలరోజుల నుంచి టమాటా ధర 15 కేజీలు గల ఒక బాక్సు ధర రూ. 400 లు నుంచి రూ. 700 లు వరకూ పెరగడం జరిగింది. టమాటా ధరలపై వారు కేవలం క్లారిఫికేషన్‌ను మాత్రమే ఇచ్చారు.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపూర్, కర్నూల్): అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి అనేక కారణాలున్నాయి. ఆ కారణాలను గౌరవ మంత్రిగారు మరింత వివరంగా చెబితే బాగుంటుంది. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వాలు వాగ్దానం చేస్తూ వచ్చాయి. ఆ ధరల స్థిరీకరణ నిధిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు, ఏ విధంగా ఏర్పాటు చేస్తారు, దానికి సంబంధించి ఏ విధమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందో చెప్పవలసిందిగా తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు, నిత్యావసర వస్తువుల బ్లాక్‌మార్కెట్‌ను నియంత్రించడం కోసం 1980 వ సంవత్సరంలో వచ్చిన చట్టాన్ని ఖచ్చితంగా మేము అమలుచేస్తాము. గౌరవసభ్యులు చెప్పినట్లుగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వాస్తవం. టమాటా మరియు ఉల్లిపాయల ధరలను నియంత్రించడం కోసం మార్కెటింగ్ మరియు పౌరసరఫరాల శాఖల సమన్వయంతో రూ. 15 లక్షల నిధిని జాయింట్ కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. రైతుబజార్ల ద్వారా 100 టన్నుల టమాటాలను, 700 టన్నుల ఉల్లిపాయలను తక్కువ ధరకు ప్రభుత్వం అమ్మించడం జరిగింది. భవిష్యత్తులో కూడా పెరుగుతున్న ధరలను నియంత్రించచడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ, గత రెండు నెలల కాలంలో సాధారణ ఆహార వస్తువుల ధరలు నిలకడగా ఉన్నాయని చెప్పారు. అయితే ఈ రెండు నెలల కాలంలోనే ఆ ధరలు నిలకడగా లేకుండా, అవి బాగా ఎక్కువగా పెరగడం జరిగింది. సామాన్య వ్యక్తి ఉల్లిపాయలు, టమాటాలు కొనలేని పరిస్థితికి చేరుకునేంత ఎక్కువగా వాటి ధరలు పెరిగాయి. రైతుబజారుల ద్వారా మార్కెట్ జోక్యాన్ని చేసుకోవడమయిందని కూడా గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. అయితే, కొత్తవారికి అవకాశం కల్పించాలనే నెపంతో, గత మూడు సంవత్సరాల నుంచి ఆ రైతుబజార్లలో షాపులు నిర్వహించే రైతులను తొలగించడం జరిగింది. రైతుబజార్లలో కొత్తవారికి ఎవరికి అవకాశం కల్పిస్తున్నారో ఆ భగవంతుడికే తెలియాలి. మరికొంతమంది కొత్తవారు సిఫార్సులతో వచ్చి షాపు నిర్వహించుకుంటామని అడుగుతుంటే, వారిని రైతుబజార్ల బయట పెట్టుకోమని చెప్పి, తద్వారా అస్తవ్యస్థ విధానంలో రైతుబజార్లు నడిచే పరిస్థితికి తీసుకురావడం చాలా దురదృష్టం. కాబట్టి, ప్రభుత్వం ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని ఏ రైతు, ఏ విధంగా అమ్ముకోవాలో చెప్పాలి. రెండవది, ధరలు అధికంగా పెరిగిన సమయంలో వాటిని నియంత్రించడం కోసం ఖచ్చితంగా ప్రభుత్వం ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి. ఆ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది, ఆ ప్రత్యేక నిధిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు, ఆ నిధి రూపంలో ఎంత మొత్తాన్ని ఏర్పాటు చేస్తారనే విషయాలను తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, రైతు బజార్లలో మేము ఎవరినీ తొలగించలేదు. సభ్యులు చెప్పినట్లుగా రైతుబజార్లలో రైతులను తొలగించి ఇతరులను ఏర్పాటు చేసినట్లు మా దృష్టికి రాలేదు. మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రైతు బజార్లలో రైతులే కూరగాయలను అమ్ముకోవాలి, అదే ఉద్దేశ్యంతోనే మేమూ ఉన్నాం. సభ్యులు ఇంకా ఇతర వివరాలతో వేరొక ప్రశ్నను అడిగినట్లయితే నేను సమాధానం ఇస్తాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : ఒకరోజుకు ఒక మంత్రి గారు రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇవ్వవలసి వస్తుందని నేను నిబంధనల్లో చదివినట్లుగా నాకు గుర్తున్నది, కానీ ఆహారం, పౌరసరఫరాల శాఖా మంత్రి గారికి మూడు ప్రశ్నలు అనుమతించారు అధ్యక్షా.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ మహిళా సభ్యులు హర్షం వక్తం చేశారు)

**<u>KGH SUPER SPECIALITY HOSPITAL IN NORTHERN ANDHRA REGION</u>**

L.C.Q. No.7460 (4)
Sri Angara Rama Mohan, MLC.

Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether there is any proposal to establish new KGH Super Specialty Hospital in Northern Andhra areas?
b) if so, the details thereof?

Hon'ble Minister for Health and Medical Education (Dr.Kamineni Srinivas) :

a) No, Sir.
b) Does not arise.

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం)ః అధ్యక్షా, కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు, విశాఖపట్నంలో నిమ్స్ హాస్పిటల్ తరువాత దానికి ప్రత్యామ్నయంగా కొత్తగా వేరొక హాస్పిటల్ నిర్మాణానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? వాటిని తెలపాల్సిందిగా కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ ః కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో ఇదివరకే స్పెషాలిటీ బ్లాక్ ఉంది. విశాఖపట్నం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్‌ను నిర్మించాం, దానికి ఈ బడ్జెట్‌లోనే ఆర్థిక మంత్రిగారితో చర్చించి త్వరలో ఆర్థిక వనరుల మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

డా. ఎం. గేయానంద్ ః మంత్రిగారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను సార్. నేనూ, మంత్రిగారు ఇరువురమూ డాక్టర్లము. కనుక ఆయన దృష్టికి ఒక విషయం తీసుకువెళ్లదలచుకున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రతి జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్ధానం చేసింది. అన్ని జిల్లాల్లో హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి దాదాపు స్థల సేకరణ పనులు కూడా జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ఎంత వరకు కార్యరూపం దాల్చింది? అందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ ః అనంతపురం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించి ఇదివరకే రూ.150.00 కోట్లతో ప్రతిపాదనలు పంపాం, అవి మంజూరయ్యాయి. వీలైనంత త్వరలో దానికి సంబంధించి చర్యలు చేపడతాం.

శ్రీ బి.చంగల్ రాయుడు ః అధ్యక్షా, అనంతపురం, విశాఖపట్నం జిల్లాల్లో కేంద్రప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి అనుమంతించినా, అందులో ఇంకా రాష్ట్ర ప్రభుత్వం యొక్క కాంట్రిబ్యూషన్ నిర్ణయం కాలేదు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీతో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న సంబంధాల వల్ల ఎక్కువ నిధులు రాబట్టుకునే అవకాశం కలుగుతుంది. మాధవ సేవ కేంద్రానికి, మానవ సేవ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణానికి రూ.150.00 కోట్లు అనేవి ఏ మాత్రం సరిపోవు. ఒక్క క్యాన్సర్ పరికరం కొనుగోలు చేయడానికి సుమారు రూ.25.00 కోట్లు అవుతుంది. కాబట్టి సుమారు రూ.500.00 కోట్లు మంజూరు చేయించుకునే విధంగా, అందులో రాష్ట్ర ప్రభుత్వానికి పది శాతం కాంట్రిబ్యూషన్ ఉండే విధంగా ప్రయత్నం చేయాలని సభ ద్వారా మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ కామినేని శ్రీనివాస్ ః తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎం.వి.యస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం)ః అధ్యక్షా, కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో గత మూడు సంవత్సరాలుగా లిఫ్ట్ పనిచేయడంలేదనే విషయం ప్రభుత్వం దృష్టిలో ఉన్నదా? సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విషయం ప్రక్కన పెడితే, రెండవదిగా, హాస్పిటల్ అభివృద్ధి కొరకు ఒక కమిటీ ఉంది, దాని సమావేశాలు జరగడం ఆగిపోయి రెండు సంవత్సరాలువుతున్నది. కమిటీ చివరి సమావేశం ఎప్పుడు జరిగింది, దాన్ని పునరుద్ధరించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, లిఫ్ట్‌కు సంబంధించి చర్యలు చేపట్టి సభ్యులకు తెలియజేస్తాం, అలాగే హాస్పిటల్ కమిటీ ప్రతి ఆరు మాసాలకు ఒక సారి సమావేశం నిర్వహించేలా ఆదేశాలిస్తాం.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, మంత్రిగారు కొత్తగా వచ్చారు కాబట్టి వారి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. ప్రభుత్వాసుపత్రి మీద నమ్మకంతో మా అబ్బాయికి కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో వెన్నుకు మేజర్ ఆపరేషన్ చేయించాం. ఆపరేషన్ థియేటర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండగా, మా అబ్బాయి గది మూడవ అంతస్తులో ఉంది. ఆపరేషన్ తరువాత రెండు అంతస్తులు స్ట్రెచర్‌లో తీసుకువెళ్లాలి అంటే ఎంతో ఇబ్బంది అయింది. పాత లిఫ్ట్‌ను బాగు చేయించాలా, కొత్త లిఫ్ట్‌ను ఏర్పాటు చేయాలా అన్న మీమాంశతోనే  గత నాలుగు సంవత్సరాల్లో ముగ్గురు కలెక్టర్లు మారిపోయారు. కనుక వెంటనే కొత్త లిఫ్ట్‌ను ఏర్పాటు చేసే విధంగా మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ : త్వరలోనే తప్పకుండా ఏర్పాటు చేస్తాం.

శ్రీ పీరు కట్ల విశ్వ ప్రసాదరావు (స్థానికసంస్థలు, శ్రీకాకుళం): అధ్యక్షా, గతంలో కొన్ని జిల్లాల్లో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి, కొన్ని జిల్లాల్లో ఆరోగ్య కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది, కాబట్టి వాటి ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు ఏమైనా వచ్చాయా?

శ్రీ కామినేని శ్రీనివాస్ : వాటికి సంబంధించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు, త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

ఉ.10.30

## ప్రజలు – డాక్టర్ల నిష్పత్తి

ప్రశ్న నెం. 7461 (5)
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన  ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్‌లో డాక్టరు, ప్రజల దామాషాను నిర్వహించడం కోసం ఏమైనా ప్రమాణాలు ఉన్నాయా?
ఆ) దానికనుగుణంగా దామాషాను పాటించడమవుతున్నదా?
ఇ) లేనట్టయితే, డాక్టర్లు, ప్రజల నిర్ణీత దామాషాను నిర్వహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన  ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి (డాక్టర్ కామినేని శ్రీనివాస్):

అ) అవునండీ – ప్రజారోగ్య నిర్ణీత ప్రమాణాలు / డబ్ల్యుహెచ్ఓ

ఆ) లేదండీ.

ఇ) ప్రజారోగ్య నిర్ణీత ప్రమాణాలు / డబ్ల్యుహెచ్ఓ ప్రకారం 1:1000 (1000 మంది ప్రజలకు ఒక డాక్టరు). అయితే, ప్రస్తుతమున్న దామాషా 1:1700 ప్రజారోగ్య ప్రమాణాలను పాటించడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలు ప్రారంభించింది, అవి :

1) ప్రస్తుతమున్న వైద్య కళాశాలలన్నింటిలో యు.జి.సీట్ల పెంపుదల.

2) ప్రైవేటు, ప్రభుత్వ నియంత్రణ రెండింటిలోను నూతన వైద్య కళాశాలలను ప్రారంభించడం.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, మంత్రిగారు పొడిపొడిగా సమాధానాలు చెప్పారు. మంత్రిగారు స్వతహాగా వైద్యులు. ప్రైవేటు వైద్యశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు ఏ విధంగా ఉన్నాయో మనందరికీ తెలిసిన విషయమే. గత పది సంవత్సరాల నుంచీ మనం గమనించినట్లయితే వైద్యశాలలలో లిఫ్ట్, ఎక్స్‌రే యూనిట్‌వంటి కనీస అవసరాలు కూడా ఉండడంలేదు. గుంటూరు, వైజాగ్‌లాంటి చాలా పెద్ద పెద్ద ఆసుపత్రులలో ప్రజల సంఖ్య ప్రకారం వైద్యులను విభజించడమనేది కొత్త అంశము. ఇప్పుడున్న వైద్యులు ఎట్టి పరిస్థితులలోనూ సరిపోవడం లేదు. కనుక వారిని భర్తీచేయడానికి ప్రయత్నాలేమైనా జరుగుతున్నాయా? అలాగే పెద్ద పెద్ద పట్టణాలలోని ఆసుపత్రులలో డాక్టర్లు ఉంటున్నారు, కానీ చిన్న చిన్న ప్రాంతాలలో ఉండడంలేదు. ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు వైద్యం చేయకూడదని మంత్రిగారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. వాటిపై మీరు ఎంతవరకు చర్యలు తీసుకుంటున్నారు? ప్రజల సంఖ్యను, వారి కనీస అవసరాన్నిబట్టి వైద్యులుంటారు. అయితే గ్రామీణ ప్రాంతాలలో 100, 200 పడకల ఆసుపత్రులలో అసలు వైద్యులెవరూ ఉండడంలేదనే విషయం మీ దృష్టికి వచ్చిందా? తెలియజేయండి. అలాగే ఈ వైద్య కళాశాలలో సీట్ల పెరుగుదల గురించి కూడా మీరు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రైవేటు కళాశాలలలో ఎన్ని సీట్లు పెంచారు? ప్రభుత్వ కళాశాలలలో ఎన్ని సీట్లు పెంచారు? తెలియజేయగలరు.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావుః ఈ 13 జిల్లాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల కొరత ఎక్కువగా వస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్ని వైద్యుల పోస్టులు ఖాళీలున్నాయి? వాటిని భర్తీ చేయడానికి ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలేమిటి?

డాక్టర్ బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు)ః అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలంతా కూడా ప్రైవేటు ఆసుపత్రులకన్నా కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళాల్సిన అవసరముంటుంది. కానీ అక్కడ చాలా మంది వైద్యులు అవసరమైనా అవి ఖాళీగా ఉన్నాయి. కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో మూడు గైనిక్ డాక్టర్ల పోస్టులుంటే ఇద్దరే పనిచేస్తున్నారు. అందులో ఒకరు లాంగ్‌లీవు పెట్టగా ఒకే ఒక్కరు పనిచేస్తున్నారు. పగలూ, రాత్రీ ఒక్కరే పనిచేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా ఖాళీలున్నాయి. వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారు? అదే విధంగా క్వాలిఫైడ్ డాక్టర్లు చాలామంది ఉన్నారు. వారంతా కూడా కాంట్రాక్టు పద్ధతిలో అవకాశం కల్పిస్తే మేమంతా కూడా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు. కనీసం కొంత కాలానికైనా వారికి అవకాశమిస్తే బాగుంటుందని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ : ఈ నిష్పత్తి ఏదైతే ఉందో ఇది కరెక్టు కాదు. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం ప్రజలున్నచోట్ల కూడా 25 శాతం కూడా డాక్టర్లు ఉండడంలేదు. పట్టణ ప్రాంతాలలో 30 శాతం ప్రజలుంటే అక్కడ 70 శాతం డాక్టర్లు ఉంటున్నారు. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ఎంత నిష్పత్తి అనేది తెలియజేయగలరు. అలాగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో స్పెషలిస్టులైన డాక్టర్లు ఉండాలి. కానీ 60 శాతం స్పెషలిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా రోజులుగా వాటిని భర్తీ చేస్తామని చెప్తున్నారు కానీ చేయడంలేదు. కాబట్టి లక్ష్మణరావుగారు చెప్పినట్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే కాకుండా కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో కూడా స్పెషలిస్టు పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారనేది తెలియజేయగలరు. అలాగే ఒక మూడువేల డాక్టర్ల పోస్టులను ఒక సంవత్సరం నుండి భర్తీ చేయలేదు. వాటిని ఎప్పుడు భర్తీచేస్తారు? కడపలోని రిమ్స్ దంతవైద్యశాలలో కాంట్రాక్టు డాక్టర్ల టర్మ్ అయిపోయినా వారిని పునర్నియమించడానికి ఇప్పటివరకూ ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు. నేను ఈ విషయాన్ని మంత్రిగారికి విన్నవిస్తే వారు డైరెక్టర్‌గారికి చెప్పినా వారు పట్టించుకోలేదు. ఆ వైద్యశాల పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉంది. తక్షణం అక్కడ కాంట్రాక్టు డాక్టర్ల నియామకాన్ని చేపట్టాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. ఈ నాలుగు ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన 1:1700 నిష్పత్తి ఏదైతే ఉందో దానిని వారు ఏ ప్రాతిపదికన నిర్ణయించారనేది తెలియజేయాలి. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున్నప్పుడు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూ్యరెన్స్ స్కీము కింద వేలకోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో ఆసుపత్రులు, వైద్యకళాశాలలు వచ్చాయి. అయితే వాటి గురించిన ప్రస్తావన ఇక్కడ రాలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా వీటిని ఏర్పాటు చేయడానికి గౌరవ మంత్రిగారు ఏమైనా చర్యలు చేపట్టారా అనే విషయాన్ని తెలియజేయగలరు.

అలాగే ఇటీవల మంత్రిగారు ఒంగోలు, విశాఖపట్నం తదితర ప్రాంతాలలో పర్యటించినప్పుడు ఈ ఆసుపత్రులలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది పది నెలలుగా తమకు జీతంరాలేదనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చారు. వారితోపాటే రాఘవరావుగారు కూడా ఉన్నారు. ఇద్దరూ కలిసి హామీ ఇచ్చి పదిహేను రోజులైనా ఇప్పటివరకూ వారికి వేతనాలు రాలేదనే విషయం నా విచారణలో తేలింది. ఇంకా అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగానే ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 నెలలు జీతం లేకుండా పనిచేస్తున్న ఆ ఉద్యోగుల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉంది. అదే విధంగా నూటికి తొంభై శాతంమంది డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ, గ్రామీణ ప్రాంతంలో కానీ ఉండడంలేదు. వాళ్ళు ఎందుకు ఉండలేకపోతున్నారు? వాళ్ళు ఉండాలంటే ఏమి చేయాలనే దానిమీద గత ప్రభుత్వం కూడా చాలా తీవ్రంగా ఆలోచన చేసి కొన్ని విధి విధానాలను రూపొందించడం జరిగింది. వాటి విషయంలో ఈ ప్రభుత్వమైనా పరిశీలన చేసి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్యుల విషయమై ఏమైనా హామీ ఇవ్వగలరా?

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): అధ్యక్షా, ఇదే సందర్భంలో దీని మీద స్వల్పకాలిక చర్చ జరగాల్సిన అవసరమెంతైనా ఉంది. ఇటీవల ప్రసూతి వైద్యశాలలకు సంబంధించి 470 జీ.ఓ ద్వారా కొన్ని పోస్టులు మంజూరు కావడం జరిగింది. అదే విధంగా ప్రసూతి వైద్యశాలలో ఉన్న పడకలు సరిపోవనే ఉద్దేశ్యంతో 300 పడకల ఆసుపత్రిగా మార్పు చేస్తూ కూడా జీ.ఓ ఇచ్చారు. భవన నిర్మాణాలకు సంబంధించి

కేంద్రప్రభుత్వం రు.100 కోట్లు కేటాయించగా, మొదటివిడతగా రు.20 కోట్లు మంజూరు చేసి భవనాలను కూడా నిర్మించగా, గౌరవ కేంద్రమంత్రిగారు దానిని ప్రారంభించారు. అయితే ఎవరూ అడగకుండానే స్విమ్స్ ఆసుపత్రికి ఈ భవనాన్ని కేటాయించడం వల్ల రుయా ఆసుపత్రి వైద్యులు, ప్రసూతి ఆసుపత్రి వైద్యులు, అనేక ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు కూడా ప్రసూతి వైద్యశాలకే ఆ భవనము అవసరమని తెలియజేశారు. ఎందుకంటే ఒకే బెడ్‌మీద ఎప్పుడూ ఇద్దరు మాతృమూర్తులు ప్రసవం కోసం ఉండే పరిస్థితి ఉంది. కనుక ఆ ఆసుపత్రికి కేటాయించిన భవనాన్ని దానికే కేటాయించి, సంబంధిత 78 జీ.ఓను రద్దు చేయాలని తెలియజేశారు. అలాగే రుయా ఆసుపత్రిలో ఎక్కువ రోగులు వస్తున్నా కూడా డాక్టర్లు, సాంకేతిక సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారు. ప్రసూతి వైద్యశాలలో 100 మంది నర్సింగ్ సిబ్బంది అవసరముండగా కేవలం 27 మందిని మాత్రమే కేటాయించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది కొరత, మందుల కొరత తీవ్రంగా ఉంది. గౌరవమంత్రివర్యులు వీటికి సవివరమైన సమాధానం తెలియజేయాల్సిందిగా కోరుతున్నాము.

10.40 a.m

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ......

MR.CHAIRMAN: Ramachandraiah Garu you are also a Member of Rajya Sabha served for two terms.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, గతంలో మేం ప్రశ్నలు వేస్తే, మంత్రి గారు వాటికి రిప్లై ఇవ్వలేదు. కాబట్టి, ఈ అంశాలపైన స్ట్రక్చరల్ డిస్కషన్ పెట్టండి.

MR. CHAIRMAN: Ramachandraiah Garu, you have got lot of experience in Rajya Sabha. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ఏమిటనేది వాళ్లకు (మంత్రులకు) కూడా తెలుసు.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డిః గత ఇరవై రోజులుగా బర్నింగ్ ఇష్యూ ఒకటుంది.

డా. ఎం. గేయానంద్. రెండు ఇష్యూల మీద డిస్కషన్ పెట్టండి సార్. ఒకటేమో కడప రిమ్స్ (డెంటల్ కాలేజీ) లో డాక్టర్లను అపాయింట్ చేయడం. రెండవదేమంటే, తిరుపతిలో జూనియర్ డాక్టర్లు గత ఇరవై రోజులుగా ఆందోళన చేస్తున్నారు. Not only Medical students, but also all the political parties are agitating.

శ్రీ సి. రామచంద్రయ్యః సార్, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలే అయ్యింది. కాబట్టి, మిరాకిల్స్ మేమేమీ ఎక్స్‌పెక్ట్ చేయకూడదు. కానీ, ప్రజలకు కావాల్సింది ఏమిటనే విషయానికి వస్తే..ఱ్చి ఇట్చుట్టు ఔొఛ్చిటుర్ఘుట్టు జ్చిఛీ ఇటౌొఝుజీట్చఛీ ఝుజీట్చుఛిజ్చూటు అయితే, మేం ప్రాక్టికల్ పీపుల్ కాబట్టి, మేమేమీ మిరాకిల్స్ ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు. అయితే ఒక్క విషయం అధ్యక్షా. పబ్లిక్ హెల్త్ విషయానికి వస్తే, చాలా ప్రయారిటీ ఇవ్వాల్సిన అవసరముంది. రెండవది, controlling the prices of essential commodities. అలాగే, ఎడ్యుకేషన్ మొదలైనవి. నేను ప్రభుత్వానికిచ్చే సలహాలేమంటే మీరు ప్రయారిటీస్‌ని కరెక్టుగా సెలక్ట్ చేయండి. You have been following the misplaced priorities and lapsed policies you are adopting. కాబట్టి, అది మంచిది కాదు. కాబట్టి, ముందుగా మీరు వేటిని నియంత్రించాలి, ఏవి ప్రజలకు

అవసరమౌతాయన్న దాని మీద దృష్టి పెట్టండి. ప్రస్తుత పరిస్థితుల్లో 14 ఎయిర్‌పోర్టులు మన రాష్ట్రానికి అక్కర్లేదు. మీరు కట్టండి నేను కాదనను. కానీ, ప్రయారిటీ మాత్రం పబ్లిక్ హెల్త్‌కు ఇవ్వండి. రాష్ట్రంలో వర్షాభావం వల్ల కొన్ని మెట్ట ప్రాంతాల్లో 800 అడుగుల లోతు వరకు త్రాగునీరు దొరకడం లేదు. అక్కడ బోర్లు ఎండిపోయాయి. చాలాచోట్ల ఈ పరిస్థితి ఉంది. సాగునీరు దేవుడెరుగు, కనీసం త్రాగునీరు దొరికే పరిస్థితి లేదు. కాబట్టి, వీటన్నింటికీ ప్రయారిటీ ఇచ్చి, మీరు ఆల్టర్నేటివ్ ప్లాన్స్ తయారు చేయండి. కానీ, ప్రయారిటీస్ మాత్రం కరెక్టుగా సెలక్ట్ చేసి, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా తీర్చే ప్రయత్నం చేయండి.

డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు చెప్పినట్లు ప్రజలు-వైద్యుల నిష్పత్తి విషయానికి వస్తే, ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లందరూ కలిపే గణాంకాలుంటాయి. ఒక్క గవర్నమెంట్ డాక్టర్లు మాత్రమే కాదు. రాష్ట్రంలోని ప్రజల సంఖ్యను బట్టి, డాక్టర్ల సంఖ్యను బట్టి నిష్పత్తి ఉంటుంది. ప్రస్తుతం 1700 మంది డాక్టర్లున్నారు. డాక్టర్ల నియామకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేస్తున్నాం. పీహెచ్‌సీల్లో ఖాళీలనేవే లేకుండా పోస్టులు భర్తీ చేస్తాం. సీహెచ్‌సీల్లో కూడా స్పెషలిస్టులను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తాం. ఏరియా ఆసుపత్రులను కూడా స్ట్రెంగ్తెన్ చేస్తాము.

అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. బచల పుల్లయ్య గారు మాట్లాడారు. వాస్తవానికి రూరల్ ఏరియాలో ఉన్న పీహెచ్‌సీల్లో ఎప్పుడూ ఖాళీలు ఉంచము. ఆబ్సెంటీలను రెగ్యులర్‌గా మానిటర్ చేసి, చర్యలు తీసుకుంటుంటాము. ప్రొద్దుటూరు పీహెచ్‌సీలో డాక్టరు ఒకరు పీజీ చేయడానికి లీవ్‌లో వెళితే, లోకల్‌గా డాక్టర్‌ని అపాయింట్ చేస్తున్నాము. కడప రిమ్స్ ఆసుపత్రిలో కేస్ బై కేస్ రెవ్యూ చేసి త్వరలోనే వైద్యులను తీసుకుంటాము. ట్రామా కేర్‌కు సంబంధించిన ఉద్యోగుల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. అది సెంట్రల్ గవర్నమెంట్ స్పాన్సర్డ్ స్కీమ్. కొన్ని ఆడిట్ అభ్యంతరాలు వచ్చి టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఆగింది. రాబోయే రెండు రోజుల్లో దానికి సంబంధించిన 500 మంది ఉద్యోగులకు జీతాలు విడుదల చేస్తాము.

అధ్యక్షా, తిరుపతి మెటర్నిటీ హాస్పిటల్ పోస్టులు ఆ హాస్పిటల్‌కే రీటెయిన్ చేయడం జరుగుతుంది. ప్రస్తుతమున్న హాస్పటల్‌లో నిజంగానే ఇబ్బందిగా ఉంది. అడిషనల్ బెడ్స్, నర్సులు మంజూరు చేయడానికి ప్రతిపాదనలు పంపాము. త్వరలోనే వాటిని మంజూరు చేస్తాము.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డిః సార్, మెటర్నిటీ హాస్పిటల్‌కు కేటాయించిన బిల్డింగ్‌ని స్విమ్స్‌కు కేటాయిస్తూ ఇచ్చిన జీఓ నెంబరు. 78ని రద్దు చేయాలి. అదొక పెద్ద వివాదంగా ఉంది. జూనియర్ డాక్టర్లు గత 20 రోజులుగా నిరసలు చేస్తున్నారు. తిరుపతికి సంబంధించిన సమస్యలు మాకు తెలుసు కాబట్టి చెబుతున్నాము. స్విమ్స్‌కు కావాలంటే రకరకాల బిల్డింగులున్నాయి. కాబట్టి, ఈ జీఓ నెంబరు.78 ని వెంటనే రద్దు చేయాలి. వీటన్నింటికీ మీ దగ్గర నుండి సమాధానం రావాలి.

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, అక్కడ మెటర్నిటీ హాస్పిటల్ అలాగే ఉంది. అది ఆల్‌రెడీ ఉంది. అక్కడ నిజంగానే ఇబ్బంది ఉంది. అక్కడ మరో వంద పడకలు ఏర్పాటు చేయడానికి మరొక ఫ్లోర్ వేస్తున్నాము. కొత్తగా శాంక్షన్ అయ్యింది నియోనాటాలజీ విభాగం. అది రాయలసీమలో అందరికీ అవసరమైందే. అంటే బిడ్డ పుట్టక మునుపు, పుట్టిన తరువాత స్పెషలైజ్డ్ కేర్

తీసుకోవడానికని స్విమ్స్‌కిచ్చాము. స్విమ్స్‌లో స్పెషాలిటీ సర్వీసులున్నాయి కాబట్టి, అక్కడ ఈ నియోనాటాలజీ విభాగాన్నిచ్చాము. అంతేగానీ, వేరే కారణాలేమీ లేవనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రొటీన్ హాస్పిటల్ చెకప్స్, ప్రెగ్నెంట్ ఉమెన్, డెలివరీస్ కోసం ఇంకా అక్కడ బెడ్ల సంఖ్యను 100 కు పెంచేందుకు త్వరలోనే ప్రతిపాదనలు తయారు చేయమన్నాము. ఇది స్పెషాలిటీ కేర్. రాష్ట్రంలో ఎక్కడా లేదు. పెరీనాటల్, నియోనాటల్ కేర్ అంటారు. అంటే పిల్లలు పుట్టక ముందు, పుట్టిన తరువాత ఉండే ఇబ్బందుల పరిష్కారం కోసం స్పెషల్‌గా దాన్ని డెవలప్ చేయాలనే ఉద్దేశంతోనే ఆ జీఓ ఇవ్వడం జరిగింది.

SRI Y. SRINIVASULU REDDY : Sir, it is also a burning problem. అక్కడ నిజంగా ప్రాబ్లం ఉంది.

MR. CHAIRMAN: Then, why don't you bring that matter through a question before the House.

శ్రీ బి. చెంగల్ రాయుడుః అధ్యక్షా, ఇదే విషయంపై నేను ప్రశ్న వేసి రెండు నెలలు గడుస్తోంది. అయినా చర్చకు రాలేదు. అందువల్ల, దీన్నొక అవకాశంగా తీసుకుని మాట్లాడుతున్నాము. ఆ బిల్డింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం రూరల్ హెల్త్ మిషన్ క్రింద ఇచ్చిన ఫండ్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకు హ్యాండోవర్ చేసేస్తే ఎట్లా? అదనపు గదుల నిర్మాణానికి గాను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు రూ.2.25 కోట్లు నిధులు కేటాయించారు. కానీ, వాళ్లు తీసుకోలేదు. వీళ్లిస్తున్నారు కదా, మళ్లా మేమెందుకు ఇవ్వడం అని వెనక్కు తీసుకున్నారు. తితిదే, వక్ఫ్ బోర్డు రూ.1.25 కోట్లు ఇచ్చింది. మళ్లీ వెనక్కు తీసుకున్నారు. కారణమేమంటే ఈ బిల్డింగ్ వస్తోందని... కానీ, ఈ బిల్డింగ్ వస్తోంది గానీ, వాళ్లకు కాకుండా పోతోంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఇదంతా గత ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగింది. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగింది కాదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః మరి మీ గవర్నమెంట్ ఎందుకు డిఫెండ్ చెయ్యాలండీ!

డా.ఎం. గేయానంద్ః ఇది చాలా బర్నింగ్ ఇష్యూ, కాబట్టి ఈ క్వశ్చన్‌ని పోస్ట్ పోన్ చేయండి. హౌస్ చాలా తేలిగ్గా కనపడుతోందా? నాకు నచ్చడం లేదు సార్.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అంటే ఇప్పుడేం చేయాలంటారు?

డా.ఎం.గేయానంద్ః  సభ్యులు అడిగిన దానికి సమాధానం చెప్పాలి. ఆ జీఓని రద్దు చేయాలి. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన డబ్బిది. ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవం అయ్యాక దాన్ని రద్దు చేయడమేమిటి? (మైకు లేదు)

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, ఎవ్వరికీ చెప్పకుండా ఆ రోజున ప్రారంభోత్సవం చేశారు. అది ఎవ్వరికీ తెలియజేయలేదు. ఈ జీఓ ఇచ్చింది కూడా గత ప్రభుత్వమే.

శ్రీ వై. శ్రీనివాసులురెడ్డిః అంటే గత ప్రభుత్వం చేసిన తప్పే మీరూ చేస్తారా?

MR. CHAIRMAN: Sreenivasula Reddy Garu nothing will go on record. Please, take your seat. The Minister is ready to give his reply.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, నేను గత ప్రభుత్వం చేసిందన్నాను గానీ, తప్పు చేసిందని అనలేదు. దయచేసి, గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. నేను గత ప్రభుత్వం తప్పు చేసిందని అనలేదు. గత ప్రభుత్వం జీఓ ఇచ్చిందన్నాను. దాంట్లో ఉన్న సాధకబాధకాలు నేను చెప్పాను. ఇంకా ఏవన్నా వివరాలు కావాలంటే ప్రశ్న రూపంలో వస్తే, తప్పకుండా డీటేల్డుగా చెపుతాను. ఇందాక, నన్నపనేని రాజకుమారి గారు కొత్త సీట్ల గురించి అడిగారు. మన అదృష్టం కొద్దీ, దేశంలో ఎవ్వరికీ లేనట్టుగా ఈ ఏడాది వైద్య విద్యకు సంబంధించి మన రాష్ట్రానికి 600 కొత్త సీట్లు మంజూరయ్యాయి. కేన్సిల్ చేస్తామని చెప్పిన సుమారు 350 సీట్లు కూడా వచ్చాయి. వెరసి మొత్తం 950 సీట్లు మన రాష్ట్రానికి కొత్తగా దక్కాయి. ఈ అవకాశం దేశంలో మరెవ్వరికీ దక్కలేదు. ఇక్కడ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, అక్కడ కేంద్రంలో వెంకయ్య నాయుడు గారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారు. వారిద్దరూ ఉండబట్టే ఇది సాధ్యమైంది. నిజంగా కొత్త రాష్ట్రంలో డాక్టర్ల కొరత ఉన్నందుకు ఈ 950 సీట్లు పెరగడం చాలా సంతోషదాయకం. అందువల్ల వారందరికీ నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు: సార్, ఇఎస్ఐ ఆసుపత్రుల గురించి కూడా చెప్పలేదు.

ఛైర్మన్: చెబుతారండీ. మంత్రి గారూ, మీరు ఆ స్విమ్స్ ఆసుపత్రి సమస్యను చూడండి.

(అంతరాయం)

MR. CHAIRMAN: Still I am going on record. మినిస్టర్ గారూ... ఆ స్విమ్స్ ప్రాబ్లం ఏదైతే ఉందో, you solve it. That's all.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్టు నిజంగానే సీట్లు పెరిగిన మాట వాస్తవమే. ఇంకా సీట్లు పెరగాల్సిన అవసరముంది. విద్యార్థులు కూడా ఇంకా సీట్లు రావాలని ఆశిస్తున్నారు, వస్తాయని ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే, విద్యార్థులు మాత్రమే ఎదురుచూడటం కాదు. ఇవాళ అవసరాన్ని బట్టి కూడా మనం చూడాల్సి ఉంది. మీరు వేసిన మొదటి ప్రశ్న కూడా అదే. రెండవదేమంటే, సభ్యులు చెప్పినట్లు దయచేసి నేను మిమ్మల్ని కోరేదేమంటే, ఒక అఖిలపక్ష సమావేశాన్ని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయండి. రాయలసీమలో గానీ, కోస్తాంధ్రలో గానీ, హైదరాబాదులో గానీ ఏర్పాటు చేయండి. అందరినీ పిలిచి వాళ్లేం చెబుతున్నారు, ఏమేం ఉన్నాయి, గతంలో ఏమున్నాయి, ఇప్పుడేం చెబుతున్నారు మొదలైనవన్నీ మాట్లాడి చర్చిస్తే బాగుంటుంది.

MR. CHAIRMAN: Now, I am going to the next question.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, కడపలో రిమ్స్ డెంటల్ కాలేజీ మూతపడే పరిస్థితిలో ఉంది. ఎట్లా సార్? (మైకు లేదు)

MR. CHAIRMAN: Now, I am not allowing anybody.

డా.ఎం.గేయానంద్: రేప్పొద్దున ఆ కాలేజీ మూతపడితే  విద్యార్థులు దెబ్బతింటారు. అక్కడ అకడమిక్ స్టాఫ్ లేరు. మరి దానికి ఏం చెబుతారో మంత్రి గారు చెప్పాలి. That College is about to close. కడపలోని డెంటల్ కాలేజీ మూతపడే పరిస్థితుల్లో ఉంటే ఎట్లా సార్? స్పష్టంగా మంత్రి గార్ని దీనిపైన సమాధానమివ్వమనండి. వారిని జవాబు చెప్పమనండి. (మైకు లేదు)

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, అనవసర వివాదాలు రగులుస్తున్న ఆ జీఓ నెంబరు.78ని రద్దు చేయాలి. ఏ సమస్యా లేదు. అధ్యక్షా, రిలేటెడ్ సమాధానం చెప్పి హౌస్‌కు అస్యూరెన్స్ ఇవ్వమనండి.

10.50 AM

మిస్టర్ ఛైర్మన్ : (మంత్రి గారిని ఉద్దేశించి) ఈ అంశం చాలా ముఖ్యమైనది. ఇది ప్రజలకు సంబంధించిన అంశం. గేయానంద్ గారు స్వతహాగా డాక్టర్.  ఈ హౌస్‌లో చాలామంది డాక్టర్లున్నారు.  కడప డెంటల్ కాలేజీకి సంబంధించి, తిరుపతి ఆసుపత్రికి సంబంధించి చర్యలు తీసుకోండి. ఈ ప్రశ్న మరల వస్తుంది. దీనిని postpone చేస్తున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ : అలాగే అధ్యక్షా.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, ESI గురించి చెప్పలేదు.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ESI మా పరిధిలోకి రాదు. అది లేబర్ డిపార్ట్‌మెంట్ క్రిందకు వస్తుంది.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ పెట్టండి.

MR. CHAIRMAN : We will decide in the BAC meeting.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, మంత్రి గారు సమాధానమిస్తూ, 930 సీట్లు అదనంగా వచ్చాయని చెప్పినందుకు అభినందిస్తున్నాను. But, how many appointed Doctors are there? That is more vital issue. Is there any Health and Medical graduates? ఇప్పుడు కావలసింది ఏమిటంటే.. ఎక్కువ మంది డాక్టర్లను రిక్రూట్ చేసి అక్కడకు పంపించాలి. అది ముఖ్యం. సీట్లను పెంచడమనేది కూడా మంచిదే. దాని వల్ల ఇక్కడే మనం ఎక్కువ మందిని ఎడ్యుకేట్ చేసుకోవచ్చు. ఎక్కువ మంది డాక్టర్లను రిక్రూట్ చేసుకొని గ్రామీణ ప్రాంతాలకు పంపిస్తే అది relevant గా ఉంటుంది కాని వైద్య కళాశాలల్లో ఎక్కువ సీట్లను పెంచినందున ప్రస్తుతానికి ప్రయోజనం ఏమీ ఉండదు.

రెండవది, రిమ్స్ విషయం. అది కడప టౌన్‌కు 10 కి.మీ దూరంలో ఉంది. దగ్గు, జలుబు వంటి ఏ చిన్న వ్యాధి వచ్చినా కూడా రూ.100లు ఆటో ఛార్జీ పెడితే కాని అక్కడకు పోలేరు. అదే కడప టౌన్‌లో రూ.25లు ఖర్చు పెడితే డాక్టరుకు చూపించుకోవచ్చు. కాబట్టి అంత దూరంలో ఉన్న ఆ ఆసుపత్రికి ఎవరూ పోరు.

ఇంతకు ముందు ఆ కాలేజీకి ఏ విధంగా అనుమతి తీసుకువచ్చారంటే...వేరే చోట పని చేస్తున్న కొంతమంది డాక్టర్లను అక్కడకు బదిలీ చేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కండిషన్స్‌ను satisfy చేసి పర్మిషన్ తీసుకువచ్చారు. ఆ డాక్టర్లందరూ వాపసు వచ్చేశారు. చాలా బ్రాంచీలలో ఈరోజు అక్కడ డాక్టర్లు లేరు. కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయినా ఆ కాలేజి ఏ పరిస్థితో ఉందో చూడండి. డెంటల్ కాలేజ్ ఏ విధంగా ఉందో, ఆసుపత్రి ఫంక్షనింగ్ ఏ విధంగా ఉందో చూడండి. నా రిక్వెస్ట్ ఏమిటంటే.. ఎవరైనా ఒక team of Expertsను అక్కడకు పంపించి ఏమేమి లోపాలున్నాయో పరిశీలించి వాటిని తొలిగించడం ద్వారా ఏ విధంగా ఫంక్షనింగ్‌లోకి తీసుకురావచ్చో అనే విషయాలపై చర్చించి చర్య తీసుకుంటే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. లేకుంటే అది revive కాలేదు.

## మార్కెట్ సెస్సు వసూలు చేయుట

**ప్రశ్న నెం. 7284 (6)**

శ్రీ బి. చెంగల్ రాయుడు,ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతుల నుండి సెస్‌లను వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, గత ఐదు సంవత్సరాల కోసం వసూలు చేసి, ఖర్చు చేసిన నగదు పరిమాణం, వాటి పంపిణీ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, మార్కెటింగ్ & గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) :

అధ్యక్షా, తొలిసారిగా శాసన మండలిలో అడుగిడిగిన సందర్భంగా గౌరవ ఛైర్మన్ గారికి, సహచర మంత్రివర్యులు, గౌరవ సభ్యులందరికీ పేరు, పేరున హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

అ) లేదండి.

ఆ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, మంత్రివర్యులు క్షేత్ర స్థాయినుండి వచ్చినటువంటి వ్యక్తి. రైతుల సమస్యలన్నీ వారికి బాగా తెలుసు. రాత్రి నేను ఈ ప్రశ్న చదువుకున్నప్పుడే ఈ ప్రశ్నకు మంత్రి గారి నుండి ఇటువంటి జవాబు వస్తుందనుకున్నాను. అది ఏమిటంటే.. సెస్ కలెక్ట్ చేస్తున్నారా అని అడిగి ఉంటే అవునని చెప్పేవారు. దేనికి ఖర్చు పెడుతున్నారంటే చెప్పే వారు. సెస్‌ను మీరు రైతుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారా అనే దానిలో ఉన్న చిన్న విషయాన్ని పట్టుకొని రెండు ప్రశ్నలకు 'నో' అని జవాబు చెప్పారు. శుభం పలుకుతారని అనుకుంటే లేదని చెప్పేశారు.

ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే పథకాలే. సెస్‌ను వసూలు చేస్తున్నారు. సెస్‌ను వసూలు చేయకపోతే రూ.100కోట్లను మంజూరు చేస్తూ ఎన్ఆర్ఈజిఎస్ రోడ్లను అప్‌గ్రేడ్ చేసే దానికి జీ.వో.ఎం.ఎస్.నెం.124 ది.31.12.2012 ఎందుకు ఇచ్చారు? గత ఐదు సంవత్సరాలుగా ఆర్‌డిఎఫ్ నుండి ఆర్ అండ్ బికి, పంచాయితీరాజ్ మరియు వివిధ డిపార్ట్‌మెంట్లకు ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది. రైతుల నుండి వసూలు చేయకపోతే ప్రభుత్వం ఇస్తున్న డబ్బును ఎక్కడ నుండి తీసుకువచ్చి ఇస్తున్నారు? ఎవరి డబ్బు ఇస్తున్నారు? ఇవి సెస్సు డబ్బులే కాబట్టి మంత్రి గారు దాచిపెట్టుకోకుండా చిట్టా ఇప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి రైతుల నుండి నేరుగా వసూలు చేసిన సెస్సు కాదు అని చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మార్కెట్ కమిటీల ద్వారా వచ్చే ఆదాయం ఉంది. ఆ ఆదాయం గురించి గత ఐదు సంవత్సరాల వివరాలు కావాలంటే చెబుతాను. లేదా 2013-14 సంవత్సరానికి చెప్పమన్నా చెబుతాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, ఐదు సంవత్సరాల వివరాల గురించి అడిగాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, 2009-10 వ సంవత్సరంలో రూ.18997లక్షల ఆదాయం ఉంటే రూ.14946లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. 2010-11 వ సంవత్సరంలో రూ.34763లక్షల ఆదాయం వస్తే దానిలో రూ.24935లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. 2011-12వ సంవత్సరంలో రూ. 37781లక్షల ఆదాయం ఉంటే దానిలో రూ.31149లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. అలాగే, 2012-13 వ సంవత్సరంలో రూ.38478 లక్షల ఆదాయం వస్తే, దానిలో రూ.30914లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా, 2013-14 సంవత్సరంలో రూ.44188లక్షల ఆదాయం ఉంటే దానిలో రూ.14283 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. మొత్తం ఐదు సంవత్సరాలలో రూ.173207లక్షల ఆదాయం వస్తే, దానిలో ఖర్చు పెట్టింది రూ.116227లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. బ్యాలెన్స్ రూ.64430లక్షలు మిగులు ఉంది. మిగులు నుండి ఖర్చు పెట్టడం జరిగింది. ఇది రైతుల నుండి వసూలు చేసిన సెస్సు కాదు. ట్రేడర్స్ మరియు వివిధ మార్గాల ద్వారా మార్కెట్ యార్డులకు వచ్చిన ఆదాయం నుండి ఖర్చులు పోగా మిగిలిన సొమ్ము నుండి ఖర్చు పెట్టడం జరిగింది.

11.00am

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ప్రభుత్వం సెస్సు వసూలు చేసింది. రైతులు పండించిన పంటతో వ్యాపారం చేస్తూ on the way కలెక్షన్ చేసినటువంటి ఫండ్ ఇది. దానిలో ఏ మాత్రం అనుమానం లేదు. దీనిలో ఏమి డిస్ప్యూట్ లేదు. ఆ ఫండ్‌ను Various Departments కు అలాట్ చేశారు. ఖర్చు పెట్టనటువంటి డిపార్ట్‌మెంట్ల డబ్బును తీసి ఖర్చు పెట్టేటటువంటి డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన పద్దులకు కేటాయించి దానిని ఖర్చు పెట్టించవలసిందిగా కోరుతున్నాను. ఆర్ అండ్ బి వాళ్లు ఆర్‌డిఎఫ్ నుండి ఇచ్చిన డబ్బును సక్రమంగా త్వరితగతిన ఖర్చు పెడుతున్నారు. మిగతా డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఖర్చు పెట్టడం లేదు. ఈ విషయాన్ని మంత్రి గారు గుర్తు పెట్టుకోవాలి.

రెండవది, ఈ సెస్సును వసూలు చేసే దానికి చెక్‌పోస్టులు పెడుతున్నారు. సిబ్బంది కొరతతో చాలా చోట్ల చెక్ పోస్టులను మూసి వేశారు. ఇప్పుడున్న పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి పైసా అవసరమే. మూసివేసినటువంటి చెక్‌పోస్టులను కూడా తీసుకురాగలిగితే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చే దానికి వీలుంది. తరువాత, గత ఆదాయం కన్నా (subject to correction) 20 శాతం వరకు ఎక్సెస్ టార్గెట్ పెట్టారు. ఒక మార్కెట్ కమిటీ గత సంవత్సరం కోటి రూపాయలు సంపాదించి ఉంటే ఈ సంవత్సరం రూ.1.20కోట్లు సంపాదించాలన్నారు. ఆ రూ.1.20కోటి నుండి అదనంగా వచ్చిన డబ్బులో 20 శాతం డబ్బును గ్రామీణ లింక్ రోడ్ల నిర్మాణానికి ఖర్చు పెట్టుకోమని జీ.ఓకు సవరణ ఇచ్చారు. ఇప్పటికే ఉన్న రోడ్ల మీద ఎన్‌ఆర్‌ఈజిఎస్ రోడ్ల మీద B.T రోడ్లను టేకప్ చేయమని రూ.100కోట్లకు జీ.ఓ.ఎం.ఎస్ జారీ చేసి ఉన్నారు. జీ.ఓ ఇచ్చినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కేటాయించడం కాని, ఖర్చు పెట్టడం కాని జరగలేదు. డబ్బును రైతులు తమ పంటను అమ్ముకోవడం ద్వారా, ట్రేడర్స్ ద్వారా ప్రభుత్వం వసూలు చేసింది. ప్రభుత్వం సెస్సును వసూలు చేయవలసిందే. కాని ఆ డబ్బును ఖర్చు కాని పద్దుల నుండి తొలగించి ఖర్చు అయ్యే పద్దులకు ఇవ్వండి. రూ.100 కోట్లకు ఏదైతే జీ.ఓఇచ్చారో ఆ డబ్బుతో BT రోడ్లను నిర్మించండి. లింక్ రోడ్లను అభివృద్ధి చేయండి.

మరొక విషయం.. భూముల అమ్మకం ద్వారా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు వచ్చిన డబ్బులో గ్రామ పంచాయతీకి, మండలానికి, జిల్లా పరిషత్తుకు ఇంత అని వస్తుంది. అలాగే, వినోదపు పన్నులో కూడా గ్రామ పంచాయితీకి ఇంత, మండలానికి ఇంత, జిల్లా పరిషత్‌కు ఇంత, ఫిల్మ్ ఛాంబర్‌కు ఇంత అని వస్తుంది. మార్కెట్ కమిటీకి గ్రామీణ ప్రాంతాల ద్వారా వచ్చే సెస్సును నిర్వీర్యమైనటువంటి లోకల్‌బాడీస్‌కు certain percentage ప్రకారం కేటాయించవలసిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మార్కెట్ కమిటీలో ఎక్కడైతే ఎక్కువగా వసూలు చేశారో ఆ సొమ్మును (20 శాతం డబ్బుతో) గ్రామీణ ప్రాంతాలలో లింక్ రోడ్ల నిర్మాణానికి ఉపయోగించే విధంగా అవకాశం కల్పించవలసిందిగా మరియు ఈ జీ.ఓను ఆనర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి.. రూ.100కోట్లు upgradationకు ఫండ్స్‌ను కూడా కేటాయించారు. మార్కెట్ ఫండ్ ద్వారా చేయాలనుకున్న పనులకు intimeలో proposals రాలేదు. ఎందుకంటే.. ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల జాప్యం జరిగింది. ఆ పనులను వెంటనే టేకప్ చేయడం జరుగుతుంది. అదే విధంగా, గౌరవ సభ్యులు అడిగిన విధంగా లింక్ రోడ్లకు కూడా ప్రభుత్వం డబ్బు ఇవ్వబోతుంది. ప్రభుత్వం వసూలు చేస్తున్న సెస్సును గ్రామీణ రోడ్ల నిర్మాణానికి , రైతులకు ఉపయోగపడే పనులకు తప్పకుండా ఖర్చు చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తప్పకుండా నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ బి.చంగల్ రాయుడు : Thank you Sir.

## విజయనగరంలో ఉద్యాన పరిశోధనా కేంద్రం

ప్రశ్న నెం. 7291(7)
శ్రీ ఎం.వి.యస్. శర్మ, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయనగరం జిల్లా లోని సర్వే నెం.20, పట్టా నెం.125 (కొత్త), టి.డి.నెం. 950లో ఒక ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని స్థాపించేందుకు దేవాదాయ శాఖ క్రింద ఉన్న శ్రీ మంచుకొండ శ్రీరాములు చౌల్ట్రీ (ట్రస్ట్)కు చెందినట్టి భూమిని డా.వై.యస్.ఆర్. ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కేటాయించాలని కోరిందన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అట్టి అభ్యర్థనపై ప్రభుత్వం ఏదైన చర్య తీసుకున్నదా?
ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖా మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)ః

అ) అవునండీ.
ఆ) రెవెన్యూ శాఖ (దేవాదాయ) సంప్రదింపుతో ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.
సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ఈ మూడు జిల్లాలలో హార్టికల్చర్ క్రింద ఎంతెంత విస్తీర్ణం ఉంది? ముఖ్యంగా, అక్కడున్నటువంటి మామిడి, జీడిమామిడి వంటి తోటలలో వచ్చే yield కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలలో ఉండే తోటలలో వచ్చే yieldతో పోలిస్తే తక్కువగా ఉందా? ఎక్కువగా ఉందా? మూడవది, ఏదైతే దేవాదాయ శాఖ స్థలాన్ని యూనివర్శిటీ వారు కోరారో ఆ స్థలం వేరే ఏదైనా వినియోగానికి ఉందా? లేనప్పుడు దానిని కేటాయించడానికి జాప్యం ఎందుకు జరుగుతుంది? ఈ విషయాలను చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః అధ్యక్షా, ఆ స్థలం దేవాదాయ శాఖకు సంబంధించినటువంటిది. రెవెన్యూ(ఎండోమెంట్) డిపార్ట్‌మెంట్‌తో సంప్రదించి సదరు ప్రతిపాదనను ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. ఆ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అదే విధంగా, ఉద్యాన పంటలు ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత మేరకు దగ్గరలోనే ఉన్నాయి. ఇతర జిల్లాలలో వచ్చే yield కు ఇక్కడ వచ్చే yieldకు పెద్ద తేడా లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, అక్కడ మామిడి తోటల yield చాలా తక్కువగా ఉంది. ఇతర జిల్లాలతో సమానంగా ఉందని మంత్రి గారు ఏ స్టాటిస్టిక్స్ ఆధారంగా చెప్పారో తెలియడం లేదు. కొన్ని వందల సంవత్సరాలనాటి తోటల పెంపకం పద్ధతే ఇప్పటికీ అక్కడ కొనసాగుతుంది. క్వాలిటీ లేక ఎక్స్‌పోర్ట్స్ లేకపోయేటప్పటకి వాళ్లకు రావలసినంత ఆదాయం

రావడం లేదు. ఒకప్పుడు శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ఉద్యాన పంటలకు మంచి పేరు ఉండేది. అటువంటి ప్రాంతాలన్నీ కూడా సరైన yield లేక ఇబ్బంది పడుతుంటే రీసెర్చ్ స్టేషన్‌ను పెట్టడానికి యూనివర్శిటీ వాళ్లు ముందుకు వచ్చారు. దానిని రైతులందరూ ఆహ్వానిస్తున్నారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలను సంవత్సరాల తరబడి చేయకుండా ఫాలోఅప్ చేసి త్వరగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, ఉద్యాన పంటలు విజయనగరం జిల్లాలో 72 వేల హెక్టార్లలో ఉంది కాబట్టి అక్కడ రీసెర్చ్ స్టేషన్ కూడా అవసరం. తప్పకుండా ప్రభుత్వం కూడా వీలైనంత త్వరగా అక్కడ ఒక రీసెర్చ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి ఆ జిల్లా రైతాంగానికి కూడా ఫెసిలిటీ క్రియేట్ చేయడం జరుగుతుంది. రాష్ట్ర పునర్విభజన తరువాత రెండు జిల్లాలోనే రీసెర్చ్ స్టేషన్లు లేవు. తప్పకుండా ఆ రెండు జిల్లాలలో కూడా రీసెర్చ్ స్టేషన్లను ఏర్పాటు చేసి రైతులకు వీలైనంతవరకు సౌకర్యం కల్పించేదానికి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది.

## రాష్ట్రంలో ఐ.టి. రంగం

ప్రశ్న నెం.7454(8)
శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి , ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక విజ్ఞాన, కమ్యూనికేషన్లశాఖ మంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం ఐటి రంగంపై ఒక నమూనా (బ్లూప్రింట్) రూపొందించిందన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, నెలకొల్పిన / ఏర్పాటు చేసిన కంపెనీలు, పరిశ్రమల సంఖ్య ఎంత?
ఇ) ఐటి రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా ఎంత ?

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక విజ్ఞాన, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (డా. పల్లె రఘునాథ రెడ్డి) :

అధ్యక్షా, తమరి అధ్యక్షతన ఈ శాసన పరిషత్తులో గతంలో శాసన మండలి సభ్యునిగా పనిచేసే అవకాశం వచ్చింది. ఇప్పుడు మరల మంత్రిగా సమాధానం ఇచ్చే అవకాశం కలిగినందుకు సంతోషపడుతున్నాను. శాసనమండలి సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

అ) అవునండీ, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇ–గవర్నెన్స్ 2014 కోసం నమూనా (బ్లూప్రింట్) ను తయారుచేసి దానికి సంబంధించిన ప్రతిని రాష్ట్ర పోర్టల్ (ఏపి.జిఓవి.ఇన్)లో లభ్యంగా ఉంచడమయింది.

ఆ) 2014–2020 నూతన ఐటి విధానాన్ని ఇటీవలే మంత్రిమండలి ఆమోదించింది. దాని ప్రతిని రాష్ట్ర పోర్టల్ (ఏపి.జిఓవి.ఇన్)లో లభ్యంగా వుంది. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన కంపెనీలు / పరిశ్రమలు రాలేదు. క్రొత్త కంపెనీలను ఆకర్షించే ప్రక్రియ కొనసాగుతున్నది.

ఇ) ఎస్‌టిపిఐ వద్ద నమోదు అయిన ఐటి యూనిట్ల గణాంకాల ప్రకారం, కొత్త రాష్ట్రం ఐటి ఎగుమతులు (ఉమ్మడి రాష్ట్రంలో) 2.05 శాతం, భారతదేశ ఐటి ఎగుమతులలో 0.4 శాతం వాటాను కలిగివుంది.

శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఎంతమంది ఐటి ఉద్యోగులున్నారు? రాబోయే ఐదు సంవత్సరాలలో ఇంతమందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని ఏమైనా పెట్టుకున్నారా? ముఖ్యంగా, కడప జిల్లాకు సంబంధించి ఐటి డెవలప్‌మెంట్‌కు, ఐటి హబ్‌ను నిర్మించడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదనలున్నాయా? వీటికి సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, ఒక ప్రక్క రాష్ట్రంలో ఐటి పరిశ్రమను అభివృద్ధి చేయాలని అనుకుంటున్నాము. అలాగే, కృష్ణా జిల్లా గన్నవరంలో ఉన్న మేధా టవర్‌లో 220 సంస్థలను పెట్టడానికి అవకాశం ఉంది. అయినా, అక్కడ ప్రస్తుతం 10 శాతం మాత్రమే ఐటీ కంపెనీలు వచ్చాయి. ఈరోజు ఐటి సంస్థలను ప్రోత్సహించి ఐటిని డెవలప్‌చేయాల్సిన పరిస్థితిలో నవ్యాంధ్రప్రదేశ్ తాత్కాలిక రాజధానిగా విజయవాడను చేసి మేధా టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలన్నింటిని పెడతామన్నప్పుడు ఖచ్చితంగా ఆ ఐటీ పరిశ్రమను వేరే చోటకు తరలించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. అక్కడ ఇప్పటికే దాదాపు 1000 మందికి పైగా పని చేస్తున్న పరిస్థితి ఉంది. దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ఐటి అనేది అన్ని జిల్లాలకు కావాలంటున్నారు. ఐటీనే కీలకంగా తీసుకొని అనంతపురం జిల్లాను అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతపురం జిల్లా బెంగుళూరుకు దగ్గరగా ఉంది. అక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం కూడా ఉంది. మంత్రి గారు మా జిల్లా వారే అయినప్పటికీ వారు అన్ని జిల్లాల గురించి చెబుతున్నారు కాని, అనంతపురం జిల్లా గురించి పెద్దగా మాట్లాడడం లేదు. అనంతపురం జిల్లాకు ఒక ఐటి హబ్‌ను ఇవ్వడానికి తీసుకుంటున్న నిర్దిష్టమైన చర్యలు ఏమిటి? వాటి మీద ప్రభుత్వం ఏ పాలసీతో సిద్ధంగా ఉందో స్పష్టంగా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

11.10am

శ్రీ కె. యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఐటి పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి బ్లూప్రింట్ తయారు చేశామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో ఏఏ ప్రాంతాలను ఐటి పరిశ్రమలకు అనువుగా గుర్తించారో చెబితే బాగుంటుందని నేను తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు అధ్యక్షా, సమాధానం చెప్పడానికి నాకు కొంత సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఏపి ఎక్స్‌పోర్ట్స్ టర్నోవర్ మొత్తం రూ.51,285కోట్లు. విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో రూ.16,22.22కోట్లు ఉన్నది. అంటే రూ.2.05 శాతం మాత్రమే టర్నోవ ర్ ఉంది. దాదాపు

టర్నోవర్ లేనట్లే. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 3,24,850మంది ఐటి ఉద్యోగులు పనిచేస్తున్నారు. అవశేష ఆంధ్రప్రదేశ్‌లో 21,794 మంది పనిచేస్తున్నారు. అంటే 3.24శాతం మాత్రమే. టర్నోవర్ మరియు ఎంప్లాయిమెంట్ చాలా తక్కువగా ఉంది. ఒక రకంగా ఐటి అభివృద్ధి జీరో అని చెప్పవచ్చు. కానీ, మంచి విజన్, దూరదృష్టి, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం ఉంది కాబట్టి ఐటి రంగాన్ని అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉన్నది కాబట్టి, తేది.17-6-2014న ఒక బ్లూప్రింట్ విడుదల చేయడమైనది. ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఐటి రంగం అభివృద్ధి చెందాలనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇందుకు గాను 3 మిషన్స్ ఏర్పాటు చేయడమైనది.

1. IT and Electronics Mission
2. e-Governance
3. Innovation and capacity building

ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం ఒక్కటే. అదేమిటంటే – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిఇంటిలోనూ ఒక e-literate ను తయారు చేయాలి, సాంకేతిక పరిజ్ఞానం ఉండేవారిని తయారు చేయాలి, ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలి. ఐటి టర్నోవర్ రూ.12వేల కోట్లకు, ఎలక్ట్రానిక్ టర్నోవర్ రూ.30వేలకోట్లకు మొత్తం రూ. 42 వేల కోట్లకు పెంచాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉన్నదని మనవి చేస్తున్నాను. సోదరులు శ్రీ సతీష్‌కుమార్ అడిగినట్లు ఐటి రంగంలో ఈ అయిదేళ్లలో 5లక్షలమందికి ఉద్యోగాలివ్వాలని, ఎలక్ట్రానిక్స్ రంగంలో 2 లక్షల 80 వేలమందికి ఉద్యోగాలివ్వాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉన్నది. భారతదేశంలో ఉండే సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌లో 5 శాతం వరకు మన రాష్ట్రం ఎదగాలనే ఆలోచన ఉన్నది. దీనికి గాను కొత్త ఐటి పాలసీని ప్రవేశపెట్టాము. అందుకు గుజరాత్ తరహాలో ఏకగవాక్ష (సింగిల్ విండో) విధానాన్ని ఏర్పాటు చేయడం ద్వారా త్వరితగతిన అనుమతులు వస్తాయి. బిల్డింగ్ అనుమతి, డ్రైనేజి, పర్యావరణం తదితర ప్రభుత్వ అనుమతులన్నీ దరఖాస్తు చేసిన నాలుగు వారాలలో ఇవ్వడం జరుగుతుంది. నాలుగు వారాలలో పర్మిషన్ ఇవ్వకపోతే ఇచ్చినట్లే భావించడం జరుగుతుంది. ఈ విధంగా వినూత్నమైన విధానాన్ని ప్రారంభిస్తున్నాము కాబట్టి ఎక్కువ కంపెనీలు వస్తాయని మాకు నమ్మకం, విశ్వాసం ఉన్నది. అదే సమయంలో 100 incubators, accelerators తీసుకురావాలని, సుమారు 5,000 కంపెనీలను ప్రారంభంలోనే తీసుకురావాలని, సుమారు వెయ్యికోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలని ఇనీషియేటివ్‌గా తీసుకున్నాము. ఇంతకుముందు గౌరవసభ్యులు అడిగినవిధంగా ఐటిఐఆర్ – ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజన్స్‌ను రెండుచోట్ల అదేవిధంగా, 10 మెగా ఐటి హబ్‌లు, 10 ఎలక్ట్రానిక్ మాథమేటికల్ క్లస్టర్సును కూడా ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. వీటికి గాను స్థలం, నీరు, విద్యుత్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడమే కాకుండా, ఫెసిలిటీస్ అండ్ ప్రొవిజన్స్‌ను ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాము. ఆయా క్లస్టర్‌లలో కంపెనీలను ఏర్పాటుచేయాడానికి ముందుకు వచ్చే పెద్ద సంస్థలకు (5,000లకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించే సంస్థలకు) 60 శాతం రాయితీ, చిన్న సంస్థలకు (5,000ల లోపు ఉద్యోగాలు కల్పించే సంస్థలకు) 40 శాతం రాయితీ ఇస్తున్నాము. స్టాంపు డ్యూటీ, ఎలక్ట్రిసిటీ, రిజిస్ట్రేషన్ మొదలైనవన్నీ నూటికి నూరు శాతం రీయింబర్స్ చేస్తున్నాము. అదేవిధంగా విద్యుత్ సరఫరాలో సుమారు 25 శాతం వరకూ రాయితీ ఇస్తున్నాము. ఉదాహరణకు ఒక చిన్న కంపెనీ పది కోట్ల రూపాయల పెట్టుబడి పెడితే, రూ.2.5కోట్లు తిరిగి రీయింబర్స్ ఇస్తున్నాము. ఇన్ని ఇన్సెంటివ్స్, ప్రొవిజన్స్, సౌకర్యాలు ఏ రాష్ట్రప్రభుత్వం ఇవ్వదు కాబట్టి, చాలా మంది మన రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా

30-06-2014వ తేదీన ఐటికి సంబంధించి హైటెక్‌సిటీలో ఒక సమావేశం జరిగింది. దాంతో దాదాపు 400 మంది ఐటీ, ఐటిఈ, హార్డ్‌వేర్ సెక్టార్స్ మొదలైన వాటి నుంచి వచ్చారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి విజన్ మాకు తెలుసు, తప్పకుండా తమ కంపెనీలను ఏర్పాటు చేస్తామని వారందరూ ముందుకు వచ్చారు. అదేవిధంగా, గౌరవ మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు, నేను విశాఖపట్నమును సందర్శించాము. అక్కడ కూడా అన్ని ప్రాంతాలను పరిశీలించి, ఐటి అభివృద్ధి కొరకు ఒక ఇండస్ట్రియల్ మీట్‌ను కూడా ఏర్పాటు చేశాము. అదేవిధంగా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు దాదాపు 200 టాప్ ఐటి కంపెనీలను ఆహ్వానిస్తూ వారికి లేఖలను కూడా పంపడం జరిగింది. అదేవిధంగా, విశాఖపట్నంలో విప్రో కంపెనీ సుమారు 6,400 మందికి ఉద్యోగాలు ఇస్తూ, దానిని అప్‌గ్రేడ్ చేస్తామని ముందుకు రావడం జరిగింది. ది.27-07-2014నాడు వారికి పర్మిషన్ కూడా ఇవ్వడం జరిగింది. అలాగే, టెక్ మహేంద్రా కంపెనీ కూడా విశాఖపట్నంలో సుమారు 5,000 మందికి ఉద్యోగాలు ఇస్తామని ముందుకు రావడంతో ఆ కంపెనీకి కూడా అనుమతులు ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ ఆర్గనైజేషన్ కోసం సుమారు 13 ఎకరాల స్థలం అడిగితే, వారికి ఇచ్చాము. అక్కడ వారు ఎలక్ట్రోమాగ్నెటిక్ టెస్టింగ్ ఫెసిలిటీ అండ్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవడానికి 30-07-2014లో అనుమతులు ఇచ్చాము. ఇంతకు ముందు గౌరవసభ్యులు శ్రీ గేయానంద్‌గారు అడిగిన దానికి సమాధానంగా Government of India accorded in principle approval on 1.08.2014 for setting up Raga Mayuri Eliciyana Electronic Manufacturing Cluster at Anantapur. అనంతపూర్‌లో కూడా ఐటిఐఆర్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉన్నది. అనంతపురం జిల్లా బెంగుళూరుకు సుమారు 70, 80 కి.మీలు దగ్గరలో ఉంది, లాండ్‌కు డిమాండ్ బాగా ఉంది, అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అక్కడ కేవలం నీటికే సమస్య ఉంది, దానిని కూడా తగ్గించే ప్రయత్నం చేస్తున్నాము. ఈ విషయమై మా సోదరులు ఆందోళన పడవలసినవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ జిల్లా మంత్రిగా, తప్పకుండా అనంతపురం జిల్లాను ఐటి పరంగా అభివృద్ధి చేయవలసిన అవసరం, అగత్యం నాకు కూడా ఉంది కాబట్టి, తప్పకుండా ఆ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదేసమయంలో హార్డ్‌వేర్ పార్క్ కాకినాడ, ఆనిమేషన్ కంపెనీ – విశాఖపట్నం, నెక్ట్స్ జనరేషన్ కంపెనీ, విశాఖపట్నం, స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సెల్ తిరుపతిలో ఏర్పాటు చేస్తున్నాము. అదేవిధంగా, కడప జిల్లాలో కూడా 2007వ సంవత్సరంలోనే ఐటి ఎస్ఇజడ్ సంబంధించి సుమారు 50 ఎకరాల స్థలం మన ఆధీనంలో ఉంది. 5 ఎకరాల స్థలాన్ని ఐటి రహేజా కంపెనీకి ఇచ్చాము. తిరిగి వారు ఆ స్థలాన్ని సరెండర్ చేసేందుకు మళ్ళీ వారికి లేఖ వ్రాస్తున్నాము. మరొక 5 ఎకరాల స్థలాన్ని ఇన్ఫోటెక్ కంపెనీకి ఇచ్చాము. మిగతా కంపెనీలను కూడా ఆహ్వానిస్తున్నాము. ఈ సభ ద్వారా దేశ, విదేశాలలో ఉండే పారిశ్రామిక వేత్తలకు ఇంతకంటే మంచి అవకాశము, అదృష్టము రాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి, కంపెనీలు నెలకొల్పి, పెట్టుబడులు పెట్టండి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకురావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, పెద్ద పెద్ద వాళ్ళు అన్ని ప్రాంతాలను అధ్యయనం చేశారని పత్రికలలో చూస్తున్నాము. There is a lot of difference between hardware and software. మనం సాఫ్ట్‌వేర్‌లో ఎంత ఎక్స్‌పోర్టు చేస్తున్నాము. హార్డ్‌వేర్‌లో మనం ఏ దశలో ఉన్నాము? పెద్దలు యు.ఆర్.రావుగారు – మనం గుమాస్తాలను ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాము, బ్రిటీష్‌వారి కాలంలో మన పిల్లలను ఇంటర్‌మీడియట్ చదివించి, పిల్లలను

వారి క్రింద పంపించాము తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని వారు అన్నారు. కాబట్టి, నేను తమ ద్వారా అడిగేదేమిటంటే, హార్డ్‌వేర్‌కి సంబంధించి ప్రత్యేకంగా ఏమైనా పాలసీ ఉందా? ఇంతవరకు అటువంటి పాలసీ లేదనేది నా ఉద్దేశ్యం. ఎంతసేపు సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేరు అని మన పిల్లలు గుమాస్తాలలాగా విదేశాలకు వెడుతున్నారు. దానివల్ల ఏమీ ప్రయోజనం లేదనేది నా అభిప్రాయం. గత ప్రభుత్వాలు అన్నీ విపరీతమైన రాయితీలు ఇచ్చాయి. వాటివల్ల మనం ఏమైనా నష్టపోయామా? వాటిని వెనక్కి తీసుకునే ఆలోచనలు ఉన్నాయా అనేది తెలియచేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.11.20

శ్రీ వాకాటి నారాయణరెడ్డి (స్థానికసంస్థలు, నెల్లూరు): అధ్యక్షా, ముందుగా తమరి అనుమతితో కొత్తగా ఎన్నికైన మంత్రులకు, సభ్యులకు నా అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఐ.టి. రంగానికి సంబంధించి కొన్ని సూచనలను సంబంధిత మంత్రిగారికి తమరి ద్వారా నేను తెలియజేయాలనుకుంటున్నాను. ముఖ్యంగా, హైదరాబాదులో ఐ.టి. రంగం ఎంతో అభివృద్ధి చెందడానికి మూలకారణం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని చెప్పక తప్పదు, ఎవరైనా సరే ఒప్పుకోక తప్పదు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో కూడా ఐ.టి.రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం పనిచేస్తూ ఉంది. దీనిలో భాగంగా నేను చెప్పేదేమంటే, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మరియు ఎలక్ట్రానిక్ రంగాల అభివృద్ధి మళ్లీ ఏదో ఒక ప్రాంతం లేదా ఒక జిల్లాకు మాత్రమే పరిమితం అయితే భవిష్యత్తులో రాయలసీమ మరియు కోస్తా జిల్లాలు నష్టపోయే ప్రమాదముంది కాబట్టి అన్ని జిల్లాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఉదాహరణకు, అనంతపురం, నెల్లూరు లేదా శ్రీకాకుళం ప్రాంతాల్లో ఐ.టి.హబ్ వచ్చినట్లయితే ఆ ప్రాంతం వారికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే వారికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండదు. వీరంతా వేరే ప్రాంతానికి వెళ్లి ఉద్యోగాలు చేయాలంటే ఆంగ్లం మరియు ఇతర విషయాల్లో కొంచెం వెనుకబాటుతనం ఉంటుంది. కాబట్టి భవిష్యత్తులో అందరికీ అవకాశం వచ్చే విధంగా ప్రతి జిల్లాలో ఐ.టి. రంగాన్ని అభివృద్ధి చేయాలని తమరి ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు శ్రీ పాలడుగు వెంకట్రావుగారు హార్డ్‌వేర్ పాలసీ గురించి ప్రస్తావించారు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పాలసీ మరియు ఇండస్ట్రియల్ పాలసీలను ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఇండస్ట్రియల్ పాలసీని కూడా త్వరలోనే రిలీజ్ చేయడం జరుగుతుంది. దీనివల్ల అన్ని సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ పరిశ్రమలు సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి.

సభ్యులు శ్రీ వాకాటి నారాయణరెడ్డి గారు చెప్పినట్లు ప్రపంచపటంలో హైదరాబాదు నగరాన్ని చూపించిన ఘనత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మాత్రమే దక్కుతుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఎన్నడూ లేని విధంగా యు.ఎస్. లేదా యు.కె. దేశాలు మరియు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు పది నుంచి ఇరవై కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో స్థాపిస్తామని ప్రభుత్వాన్ని వారు ప్రతిరోజూ సంప్రదించడం జరుగుతోంది. కాబట్టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మరియు ఎలక్ట్రానిక్ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతేగాక, న్యూ హార్డ్‌వేర్ పాలసీ కూడా వస్తుంది కాబట్టి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది ఉండదు.

గౌరవ సభ్యులు గన్నవరం గురించి మాట్లాడారు. విజయవాడలో దాదాపు రెండు లక్షల చదరపు అడుగుల భవనాల స్థలం ఉంది. దానిలో సుమారు పదిశాతం స్థలంలో ఐ.టి. సంస్థలు పనిచేస్తున్నాయి. విజయవాడ, గుంటూరు ప్రాంతంలో రాజధాని వచ్చే అవకాశముంది కాబట్టి తప్పకుండా అక్కడ హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. ఆ బిల్డింగు గురించి ఆలోచన ప్రాథమిక స్థాయిలోనే ఉంది ఇంకా దానిని కేటాయిస్తామా లేదా అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఆ బిల్డింగును ఇచ్చినా, ఇవ్వకపోయినా అక్కడ అభివృద్ధి చేయడానికి వేరే స్థలాన్ని కూడా తప్పకుండా సేకరిస్తాము. ఏదిఏమైనా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మరియు ఎలక్ట్రానిక్ రంగాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం ఉంది.

మొదటి దశలో విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, తిరుపతి మరియు అనంతపురం జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలతోపాటు ప్రతి జిల్లాలో ఐ.టి.పార్కులను అభివృద్ధి చేసి అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

## మహిళా సంఘాలకు ధాన్య సేకరణ ఋణాలు

ప్రశ్న నెం.7466(9)
శ్రీ మెట్టు గోవిందరెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ మరియు పారిశుద్ధ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సేకరణ కేంద్రాల సంఖ్య తక్కువగా ఉన్నందువల్ల మహిళా సంఘాలు ధాన్య సేకరణ రుణాలను పొందడంలో ఇబ్బందికి గురి అవుతున్నారన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఇందుకు సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని) ః

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానికసంస్థలు, అనంతపురం): అధ్యక్షా, ఎమ్.ఎస్.పి. రేటు తక్కువగా ఉన్నప్పుడు వరిధాన్యం లేదా మొక్కజొన్న పంటను ఎఫ్.సి.ఐ. లేదా మార్క్‌ఫెడ్ సంస్థలు మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతోంది. ఆ డబ్బును వారికి చెల్లించడానికి సుమారు 20 నుంచి నెల రోజుల సమయం కూడా పడుతుంది. ఆ విధంగా కాకుండా, మహిళా సంఘాలకు వెంటనే డబ్బు చెల్లించడానికి ఏదైనా నిధిని సమకూర్చడానికి అవకాశముందా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, సంఘాలకు ఆ రకంగా ఫండింగ్ ఇచ్చే ప్రొసీజర్ ప్రస్తుతానికి లేదు.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి : అధ్యక్షా, వారికి డబ్బు చెల్లించడానికి సుమారు నెల రోజులు సమయం పడుతుంది కాబట్టి ఈ ప్రభుత్వం ద్వారా వెంటనే వారికి చెల్లించడానికి అవకాశముంటుందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని నేను అడుగుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, ఇప్పటి పరిస్థితుల్లో రైతులు అమ్మిన ధాన్యం డబ్బును ఆలస్యం చేయకుండా రెండు లేక మూడు రోజుల్లో చెక్కుల రూపంలో ఆన్‌లైన్ ద్వారా చెల్లించడం జరుగుతుంది.

ఉ.11.30

## లాటరైటు ఖనిజం అక్రమ రవాణా

ప్రశ్న నెం. 7327 (10)
శ్రీ పి.జె.చంద్రశేఖరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, గనులు, భూగర్భశాఖ మంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) విశాఖపట్నం జిల్లాలోని నర్సీపట్నం డివిజనులో లాటరైట్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నారన్న విషయం నిజమేనా?
ఆ) అట్టి అక్రమ రవాణాదారులు అనధికారికంగా నాటవరం మండలంలోని సారగుడు వద్ద రోడ్లను వేస్తున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఇ) అయితే, ఇందుకు సంబంధించి తీసుకున్న చర్యలేమిటి?.

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, గనులు, భూగర్భ శాఖా మంత్రి (శ్రీమతి పీతల సుజాత):

అ) లేదండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావుః విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల సరిహద్దుల్లో రోడ్లు వేస్తున్న నెపంతో గనులు త్రవ్వి ఖనిజాలను తరలిస్తున్నారు. అక్కడి గ్రామాల్లోని ప్రజలు, గిరిజన గ్రామ సభల్లో వ్యతిరేకంగా తీర్మానాలు చేసి, గిరిజన సంఘాలు రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించి, పెద్ద ఎత్తున అందోళనలు జరుపుతూ, టి.వి.ల్లో ఇంటర్వ్యూలు చేస్తుంటే, గౌరవ మంత్రిగారు ప్రశ్నలకు “లేదండీ, లేదండీ “ అని, “ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు“ అని సమాధానం చెపితే, మేము ఏమి చెప్పాలి? మేధావులు, గిరిజన సంఘాలు వ్యతిరేకించారు. గ్రామ ప్రజలు అయిదవ షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు జరిపి, వ్యతిరేక తీర్మానాలు జరిపి, పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపి అరెస్టయ్యారు. ప్రసార మాధ్యమాలు కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః అధ్యక్షా, లాటరైట్‌కు సంబంధించి నవంబరు నెల, 17వ తేదిన రెవెన్యూ డివిజినల్ అధికారి పబ్లిక్ హియరింగ్ నిర్వహించిన మాట వాస్తవమా, కాదా? దాన్ని ప్రజలందరు తిరస్కరించిన మాట వాస్తవమా, కాదా? ప్రస్తుతం బమిడికలద్దు అనే గ్రామంలో లాటరైట్ మైనింగ్ కొరకు ఒక వ్యక్తికి లైసెన్స్ ఇచ్చారు, ఆయన ఆ ప్రాంతానికి చెందిన వాడు కాదు,

ఒక ఆటో డ్రైవర్, ఆయన మైనింగ్ చేయాడానికి అర్హుడు కాడు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో తప్పుడు తడకలు జరిగాయి. అధికారులు ఇచ్చిన నివేధిక ఆధారంగా యాంత్రికంగా సమాధానం చెప్పడం సభను తప్పుత్రోవ పట్టిచ్చినట్లవుతుంది. కనుక మంత్రిగారు అక్కడ జరుగుతున్న వాస్తవాలు, మీడియాలో వచ్చిన కథనాలు, గ్రామ సభల్లో అక్కడి ప్రజలు చేసిన తీర్మానాలు మొదలైన పరిస్థితులన్నిటి మీద సమగ్రమైన నివేదిక ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారా, లేదా అనే విషయాన్ని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి.వి.సూర్యనారాయణరాజు (స్ధానికసంస్థలు, విశాఖపట్నం)ః లాటరైట్‌కు సంబంధించి ఎవరికైనా మైనింగ్‌కు అనుమతి ఇచ్చారా, లేదా? రెండవదిగా ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఏజెన్సీలోని బాక్సైట్‌కు సంబంధించి మైనింగ్‌ను గిరిజనుల ద్వారా చేస్తామని చెప్పారు, దానికి సంబంధించిన నిర్ణయమేమైనా తీసుకున్నారా? దాన్ని రద్దు చేశారా? చాలా సభ్యులకు దానిపై అనుమానాలున్నాయి, కాబట్టి సమాచారం తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత ః అధ్యక్షా, గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాల్లోనే రోడ్లు వేయటం జరుగుతుంది. అధ్యక్షా, సభ్యులు అడిగిన సప్లిమెంటరీ ప్రశ్నకు సమాధానంగా, ఏజెన్సీ ప్రాంతంలో మేజర్ మినరల్స్ తవ్వకానికి గ్రామ సభల తీర్మానం అవసరంలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః మేడమ్, లాటరైట్ మైనర్ మినరల్‌కు సంబంధించింది.

శ్రీమతి పీతల సుజాత ః రెండవదిగా నాటవరంలో కౌలుదారు పేరు శ్రీమతి కె. భవాని, సర్వే నంబరు సుందర కోట నర్సీ పట్నం డివిజనులోనిది, వైశాల్యం 4.97 ఎకరాలు. దీనిపై ఇంకా ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదు. భవానీ పేరు మీదే ఉంది. జ్యోతి పేపరులో మైనింగ్‌కు సంబంధించి ప్రచురించిన కథకాన్ని వెంటనే ఖండించడం జరిగింది. లాటరైట్ అనేది మేజర్ మినరల్ క్రిందికి వస్తుంది. ఒకవేళ సభ్యులు దీనికి సంబంధించి పూర్తి వివరాలను కోరినట్లయితే, వేరొక ప్రశ్న రూపంలో అడిగినట్లయితే, సమాధానం ఇస్తాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు ః అధ్యక్షా, లాటరైట్ మేజర్ ఖనిజం, అది తరలిపోతుంది. ఏజెన్సీ ప్రాంతంలో వేస్తున్న రోడ్లు ప్రభుత్వం వేస్తున్నవి కావు. ఎవరైతే అక్కడి ఖనిజాన్ని అక్రమంగా తరలించుకు పోతున్నారో ఆ కాంట్రాక్టర్లు, అన్‌లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్లు, వేస్తున్న రోడ్లు. రోడ్లు వేస్తున్న నెపంతో గిరిజనులను నమ్మిస్తున్నారు. అక్కడ వేస్తున్న రోడ్ల విషయం, అక్రమంగా ఖనిజం తరలిపోతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. కనుక గౌరవ మంత్రిగారిని నేను ప్రత్యక్షంగా అడిగేదేమిటంటే, అటువంటి దానిపై వెంటనే నియంత్రణ పెట్టి, కాంట్రాక్టును రద్దు చేసి, అక్కడి గిరిజనులకు రక్షణ కల్పిస్తారా, లేదా? లేని పక్షంలో రెండు జిల్లాల మధ్య ప్రవహించే నది పరివాహక ప్రాంతం మారిపోయే ప్రమాదం ఉంది, పర్యావరణం ధ్వంసమయ్యే ప్రమాదం ఉంది. అదే విధంగా దిగువన ఉన్న 20000 ఎకరాల్లో గిరిజనులు చేస్తున్న వ్యవసాయ ప్రాంతం ధ్వంసమయ్యే ప్రమాదం ఉంది. కనుక ఈ విషయమై వెంటనే తగిన చర్యలు తీసుకునేందుకు గౌరవ మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత ః తప్పకుండా త్వరలోనే వాటన్నిటిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటాం.

## ఎమ్‌సెట్

ప్రశ్ననెం. 7371 (3)
శ్రీ జూపూడి ప్రభాకర రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం ఎంసెట్‌ని రద్దు చేయాలని నిర్ణయాన్ని తీసుకున్నదా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి మరియు ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్)ః సార్, ఇది చాలామంది తలిదండ్రులను తీవ్రంగా బాధపెడుతున్న అంశం. పిల్లల భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకొని తలిదండ్రులు ప్రతి పైసా వెచ్చిస్తున్నారు. ఎంసెట్ కౌన్సిలింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. అసలు కౌన్సిలింగ్ ఉంటుందో, ఉండదో అన్న సందేహం ఈ మధ్య కాలంలో పత్రికలను, టెలివిజన్‌లను చూసినా కలుగుతుంది. మంత్రిగారేమో ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని చెపుతున్నారు. ఉత్పన్నం కాకుంటేనే బాగుంటుందని మేము కోరుకుంటున్నాం. అయితే కొన్ని వదంతులు వస్తున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి లక్షలాదిగా ఉన్న పిల్లలకు, వారి తలిదండ్రులకు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ.11.40

డాక్టర్ ఎం.గేయానంద్ ః ఎంసెట్ గురించి ప్రశ్న వచ్చినందున దాని గురించి చాలా చర్చ జరిగింది. భవిష్యత్తులో ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలకు కలిపి ఒకే ఎంసెట్ జరుగుతుందా లేక విడివిడిగా జరుగుతుందా అనేది స్పష్టం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ సీట్ల కోసం ఎంతమంది ఎంసెట్‌లో పరీక్ష రాస్తున్నారు, కళాశాలలలో సీట్లు ఎన్ని ఉన్నాయి, ఆ సీట్ల కోసం ఈ పరీక్ష పెట్టడం అవసరమా, లేదా అనే చర్చకు ఏదైనా కమిటీ వేసి, నిర్ధారించి ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

డాక్టర్ బచల పుల్లయ్య ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానానికి మేమందరమూ కూడా చాలా సంతోషించాము. అయితే ఎంసెట్ రద్దయితే ఇంటర్మీడియట్‌లో అక్రమాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే భయాందోళనలు ప్రజలలో ఉన్నాయి. కాబట్టి మంత్రిగారు చెప్పిన సమాధానంపై తప్పనిసరిగా స్టాండ్ అయితే బాగుంటుందనేది మా అభిప్రాయం.

శ్రీ బి.చంగల్‌రాయుడు ః అధ్యక్షా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పిన తరువాత కూడా సలహాలివ్వడం మా ధర్మం కాదని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఎంసెట్‌ను కానీ రద్దు చేయాల్సి వస్తే ఏం చేయాలనే దానిపై గతంలో గవర్నింగ్ కౌన్సిల్ వేస్తూ నన్నూ, చుక్కా రామయ్యగారిని సభ్యులుగా వేశారు. అప్పుడు మేము ఒక పాలసీని ప్రవేశపెట్టాము. 70% of seats should go to the students who are studying in Zilla Parishad and Government schools, 15% seats should go to Gurukul Patasala students and remaining 15% should go for students of Corporate/Private Schools. కార్పొరేట్ కళాశాలలు ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలోనే బాగా డబ్బులు దోచేస్తున్నాయి. కనుక వాటిని రద్దుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు ః అధ్యక్షా, మంత్రిగారు మీడియాలో ఇన్‌ఫార్మల్‌గా అయినా ఈ వ్యాఖ్యానం చేశారు కాబట్టి ఈ చర్చకు అవకాశం వచ్చింది. అయితే, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలను బలోపేతం చేయకుండా దయచేసి ఈ ఆలోచన చేయవద్దని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ఎన్నో ప్రశ్నలకు ఉత్పన్నమే కాదని చెప్పిన మంత్రిగారు తమిళనాడు తరహాలో ఎంసెట్ లేకుండా ఇంటర్మీడియట్ మార్కులద్వారానే సీట్లు భర్తీ చేస్తామని ఆయనే ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒక కమిటీని కూడా తమిళనాడుకు పంపిస్తున్నాము, ఆ కమిటీ అక్కడ పరిశీలించిన తరువాత దానిమీద నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారే స్వయంగా చెప్పారు. ఈ విషయం టీ.వీలలో, పత్రికలలో కూడా వచ్చింది. కావాలంటే ఆ పేపర్ కటింగ్‌ను తీసుకొస్తాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, ప్రశ్నకున్న ప్రత్యేకత దృష్ట్యా సభ్యులందరూ కూడా మాట్లాడారు. దీనిలో ఎందుకు ఆ ప్రశ్న ఉత్పన్నం కాలేదన్నానంటే ప్రశ్నలో డెసిషన్ తీసుకున్నారా అని అడిగారు. డెసిషన్ తీసుకుంటే తీసుకున్నామని చెప్పాలి. అయితే ఇప్పటిదాకా డెసిషన్ తీసుకోలేదు కాబట్టి ఉత్పన్నం కాదని చెప్పడం జరిగింది. ఈమధ్య ఎంసెట్ అడ్మిషన్‌కు సంభందించి కొన్ని ఇబ్బందులు వచ్చాయి కాబట్టి ఏదైనా మంచి పరిష్కారం లభిస్తుందేమోనని కొంత సమాచారం సేకరించడం జరిగింది. తమిళనాడులోని పద్ధతి బాగుందని మా దృష్టికి వచ్చినందున ఒక కమిటీని ఏర్పాటు చేసి, వాళ్ళు పరిశీలించి నివేదిక ఇచ్చిన తరువాత మళ్ళీ అందరితో మాట్లాడి అక్కడి పద్ధతి బాగుందనుకుంటే మన రాష్ట్రంలో కూడా దానిని అమలుచేయడానికి ఆలోచించాలి. అయితే ఇంతవరకూ కమిటీ వెళ్ళడం కానీ, పరిశీలించి నివేదిక ఇవ్వడం కానీ జరగలేదు. కాబట్టి నివేదిక వచ్చిన తరువాతనే దాని గురించి ఆలోచించడం జరుగుతుంది. అలాగే నెంబర్ ఆఫ్ సీట్స్, కళాశాలల వివరాలను మొత్తం సభ్యులందరికీ రాతపూర్వకంగా అందచేయడం జరుగుతుంది.

డాక్టర్ ఎం.గేయానంద్ ః ప్రైవేటు మెడికల్ కళాశాలలు ప్రత్యేకంగా ఎంట్రన్స్ పెట్టుకుంటారా? లేకపోతే ఇలాగే కంటిన్యూ అవుతారా?

MR CHAIRMAN : I am not allowing..................

శ్రీ గంటా శ్రీనివాసరావు : మెడికల్‌కు సంబంధించి వైద్యశాఖామాత్యులు సమాధానమిస్తారు. ఇంజనీరింగ్‌కు సంబంధించి మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతినే అమలు చేయడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been laid on the Table:

**PAPERS LAID ON THE TABLE**

1. A copy of the Andhra Pradesh Police (Reforms) Ordinance, 2014 (A.P. Ordinance No.1 of 2014), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014 (A.P. Ordinance No.2 of 2014), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2014 (A.P. Ordinance No.3 of 2014), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

BAC will meet next to decide the next agenda. Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 11:46 am to meet again on Tuesday, the 19th August, 2014 at 10:00 AM)

***